WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 196 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శనివారం 12 జూలై 2025 | వెల : 2-00

# పాదయాత్రలే తారక మంత్రమా

- జగన్మోహన్ రెడ్డి మరోసారి పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు.
- ఇటీవల కార్యకర్తల సమావేశంలో కూడా ఆయన ప్రకటించారు
- ఇప్పుడు వైసీపీ ముఖ్య నేత పేర్ని నాని కూడా ఇదే ప్రకటన చేశారు.
- ప్లీనరీ తర్వాత జిల్లా మీటింగ్స్.. ఆ తర్వాత పాదయాత్ర ఉంటుందన్నారు.
- ఈ పాదయాత్రను 2029 ఎన్నికలకు ముందు పార్టీని పునరుద్ధరించేందుకు ఒక వ్యూహంగా ఖరారు చేసుకున్నారు.



**స్వర్ణసాగరం విజయవాడ**

వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షు జగన్మోహన్ రెడ్డి మరోసారి పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు. ఇటీవల కార్యకర్తల సమావేశంలో కూడా ఆయన ప్రకటించారు. ఇప్పుడు వైసీపీ ముఖ్య నేత పేర్ని నాని కూడా ఇదే ప్రకటన చేశారు. కృష్ణా జిల్లాలో జరిగిన పార్టీ సమావేశంలో రెండేళ్ల తర్వాత వైయస్ జగన్ పాదయాత్ర స్టార్ట్ అవుతుందిని.. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి జగన్ గారు వస్తారు.. మీతో మాట్లాడతారని పేర్ని నాని తెలిపారు ప్లీనరీ తర్వాత జిల్లా మీటింగ్స్.. ఆ తర్వాత పాదయాత్ర ఉంటుందన్నారు. రాష్ట్రంలోని ప్రజలతో నేరుగా సంబంధం బలోపేతం చేయడం, యువతను సమీకరించడానికి జగన్ పాదయాత్ర చేయాలనుకుంటున్నారు. జగన్ ఈ పాదయాత్రను 2029 ఎన్నికలకు ముందు పార్టీని - మిగతా3లో

## అమ్మ, పెద్దమ్మ ఇద్దరూ కావాలి

- మన మాతృభాష అమ్మ అయితే, హిందీ మన పెద్దమ్మ లాంటిది"
- ఇది భారతదేశంలోని వివిధ సంస్కృతులను, భాషలను ఒక కామన్ థ్రెడ్‌గా కలుపుతుంది
- "మన దేశంలో వివిధ సంస్కృతులు ఉంటాయి
- అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుంది
- హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు?
- హిందీని ప్రేమిద్దాం, మనదిగా భావిద్దాం."
- జనసేన చీఫ్ పవన్ కల్యాణ్



**స్వర్ణసాగరం హైదరాబాద్**


తెలుగు మన మాతృభాష అమ్మ అయితే, హిందీ మన పెద్దమ్మ లాంటిది" అని జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకల్లో పవన్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఆయన హిందీని రాష్ట్ర భాషగా సమర్థిస్తూ, దాని ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు. పవన్ కల్యాణ్ హిందీని - మిగతా3లో




## హెచ్‌సీఏ స్కామ్.. రంగంలోకి ఈడీ

- హెచ్‌సీఏలో కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగిందనే ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఫోకస్
- హెచ్‌సీఏపై నమోదు చేసిన కేసు వివరాలు ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ
- ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టు, కేసు వివరాలు, వాంగ్మూలాలు ఇవ్వాలని కోరింది
- సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈసీఐఆర్ నమోదు

## జనమే బలం





- రాష్ట్రంలో జనాభా వృద్ధికి మంచి పాలసీ తెస్తాం.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడే స్ఫూర్తి
- జనాభా ఇకముందు దేశానికి భారం కాదు.. ఆస్తి.. ఆనాడు కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా.
- జనాభాను వృద్ధిచేయలని నేడు నేనే చెబుతున్నా.. అధిక జనాభా ఉన్న దేశాలవైపు ప్రపంచం చూపు
- ఆఫీసుల్లో చైల్డ్‌కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం.. ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు ఊతమిస్తాం
- జనాభా దినోత్సవ సదస్సులో చంద్రబాబు వెల్లడి



## భారత్‌కు నష్టం కలిగిందని రుజువు చేయగలరా?

- సరిహద్దుకు దూరంగా పాకిస్థాన్‌లోపల ఉన్న తొమ్మిది ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేశారు
- అందులో ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదు
- భారత్‌కే నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసింది.
- జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కీలక వ్యాఖ్యలు



## బీహార్‌లో ఓట్ల చోరీకి కుట్ర

- ఈసీపై రాహుల్ విమర్శలు
- బీజేపీ వింగ్‌గా ఈసీఐ పని చేస్తోంది
- మహారాష్ట్రలో చేసినట్టే బీహార్‌లోనూ ఎన్నికల చోరీకి ప్రయత్నాలు చేస్తున్నారు
- ఎన్నికల చోరీకి ఈసీ కొత్త కుట్ర

## జగన్ రోడ్డు మీదకొస్తే తలకాయలు.. మామిడికాయలు పగలాల్సిందే



- మంత్రి పయ్యావుల కేశవ్
- లిక్కర్ స్కామ్‌కు ఐఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సులు డబ్బులు తరలించారు.
- రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా మెయిల్స్ చేసిన ఉదయ భాస్కర్‌పై కేసులు పెట్టి తీరతామని స్పష్టం
- ఉదయ భాస్కర్ దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టారు
- బుగ్గన నోటికి వచ్చినట్లు పార్టీలో అస్తిత్వం కోసం మాట్లాడుతున్నారు

**స్వర్ణసాగరం అనంతపురం**

లిక్కర్ స్కామ్‌కు సంబంధించి సిట్ దర్యాప్తులో చాలా ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఈరోజు (శుక్రవారం) జిల్లాలోని కనేకల్ మండల కేంద్రంలో నిర్వహించిన సుపారిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల మీడియాతో మాట్లాడుతూ.. లిక్కర్ స్కామ్‌కు ఐఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సులు డబ్బులు తరలించారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో వాస్తవాలు తెలిస్తే భారతదేశం - మిగతా3లో

## 22 మంది మావోయిస్టుల లొంగుబాటు



- మావోయిస్టుల విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం పక్కన పెట్టిన సంగతి తెలిసిందే.
- మావోయిస్టులు లొంగిపోవాల్సిందేనని, లేకపోతే ఏరివేత తమ ముందున్న లక్ష్యమని హెచ్చరించిన కేంద్రం
- గత ఏడు నెలల్లో 310కి పైగా లొంగిపోయిన మావోయిస్టులు

## వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొచ్చాం



- వైకాపా ప్రభుత్వ హయాంలో వ్యవసాయశాఖను నిర్వీర్యం చేశారు
- కష్టపడి పండించిన పంట విలువ జగన్‌కు ఏం తెలుసు?
- ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు



## భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలం

- భాజపా ప్రభుత్వం ప్రజల హక్కుల్ని కాలరాస్తోంది
- తమ హక్కుల కోసం దళితులు, ఆదివాసీలు, యువత ఎలా పోరాడాలో తెలుసుకోవాలి
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

## నల్లపురెడ్డిపై కేసు పూర్తి వివరాలు ఇవ్వండి
## పోలీసులకు హైకోర్టు ఆదేశం





**స్వర్ణసాగరం అమరావతి**

టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో వైసీపీ నేత నల్లపరెడ్డి ప్రసన్నకువర్ రెడ్డిపై నవెదైన కేసు పూర్తి వివరాలు తమ ముందు ఉంచాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ప్రసన్నకుమార్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై విచారణను ఈ నెల 15కి వాయిదా వేసింది. శుక్రవారం హైకోర్టు న్యాయ మర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చారు. అంతకుముందు పిటిషనర్ తరఫున న్యాయవాది సి.సుబోద్ వాదనలు వినిపిస్త.. పిటిషనర్‌పై నమోదైన సెక్షన్లన్నీ ఏడేళ్లలోపు శిక్షకు వీలున్నవేనన్నారు. పిటిషన్‌పై అత్యవసరం విచారణ జరపాలని కోరారు. న్యాయమర్తి స్పందిస్త... - మిగతా3లో

# బీహార్‌లో ఓట్ల చోరీకి కుట్ర



**భువనేశ్వర్:** అసెంబ్లీ ఎన్నికల వేళ బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. బీహార్‌లో 'ఎన్నికల చోరీ' కి ఈసీ కుట్ర పన్నుతోందని అన్నారు. భువనేశ్వర్‌లో శుక్రవారంనాడు జరిగిన 'సంవిధాన్ బచావో సమావేశ్'లో ఆయన మాట్లాడుతూ, బీజేపీ వింగ్‌గా ఈసీఐ పని చేస్తోందని అన్నారు. మహారాష్ట్రలో చేసినట్టే బీహార్‌లోనూ ఎన్నికల చోరీకి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. 'రాజ్యాంగంపై బీజేపీ దాడి చేస్తోంది. నిన్న నేను బీహార్‌లో ఉన్నాను. మహారాష్ట్రలో ఏవిధంగా అయితే ఎన్నికల చోరీ జరిగిందో బీహార్‌లోనూ అదే తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎన్నికల చోరీకి ఈసీ కొత్త కుట్ర చేస్తోంది. ఈసీ ఏ పని చేయాలో అది చేయకుండా బీజేపీ వింగ్ తరహాలో పనిచేస్తోంది' అని రాహుల్ విమర్శించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహావికాస్ అఘాడి కూటమికి జరిగిన నష్టంపై మాట్లాడుతూ, కొత్తగా కోటి మంది ఓటర్లను అప్పుడు చేర్చారని అన్నారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య కొత్తగా కోటి ఓటర్లు వచ్చి చేరారని, వీళ్లంతా ఎవరో ఎక్కడి నుంచి వచ్చారో ఎవ్వరికీ తెలియదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా, వీడియోగ్రఫీ తమకు ఇవ్వాల్సిందిగా ఎన్నోసార్లు ఈసీని కోరినా నిరాకరించిందని చెప్పారు.

**ఒడిసా సర్కార్‌పై విమర్శలు**

పేద ప్రజలను ఒడిశా ప్రభుత్వం దోచుకుంటోందని రాహుల్ విమర్శించారు. ఇంతకుముందు బీజేడీ ప్రభుత్వం, ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం అదే పని చేస్తున్నాయని అన్నారు. ఒకవైపు ఒడిశా పేద ప్రజలు, దళితులు, వెనుకబడిన తరగతులు, రైతులు, కార్మికులు ఉంటే మరోవైపు ఐదారుగురు బిలియనీర్లు, బీజేపీ ప్రభుత్వం ఉన్నాయని చెప్పారు. వీరి మధ్య పోరాటం కొనసాగుతూనే ఉందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఒక్కరు మాత్రమే దీనిపై పోరాడుతున్నారని చెప్పారు.

**గౌతమ్ అదానీ కోసమే రథాలను ఆపారు..**

రథయాత్ర సందర్భంగా పూరీ జగన్నాథుని రథాలను గౌతమ్ అదానీ కోసమే ఆపారని రాహుల్ గాంధీ ఆరోపించారు. 'ఒడిశా ప్రభుత్వాన్ని అదానీ నడుపుతున్నారు. అదానీ నరేంద్ర మోదీని నడుపుతున్నారు. జగన్నాథుని రథాలను లాగుతున్నప్పుడు లక్షలాది మంది అందులో పాల్గొన్నారు. అప్పుడొక డ్రామా జరిగింది. అదానీ, ఆయన కుటుంబ సభ్యుల కోసం రథాలను ఆపారు. దీనిని బట్టే ఒడిశా ప్రభుత్వం గురించి అందరూ అర్థం కోవచ్చుకోవచ్చు' అని రాహుల్ చెప్పారు.

# అమెరికాలో.. 1300 మంది దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్ల తొలగింపు!

**ఇంటర్నెట్ డెస్క్:** అమెరికాలో ఉద్యోగాల కుదింపు ప్రక్రియ మళ్లీ మొదలైంది. తాజాగా విదేశాంగ శాఖలో చర్యలు చేపట్టిన ట్రంప్ యంత్రాంగం.. 1300 మంది ఉన్నతాధికారులను తొలగించేందుకు సిద్ధమైంది. ఈ జాబితాలో 1107 మంది సివిల్ సర్వెంట్లు, స్థానికంగా పనిచేస్తున్న 246 మంది దౌత్యవేత్తలు ఉన్నట్లు తెలిసింది. వీరికి లేఆఫ్ నోటీసుల జారీ మొదలైనట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. నోటీసులు అందుకున్న దౌత్యవేత్తలు సివిల్ సర్వెంట్లు 120 రోజులపాటు సెలవుల్లో ఉంటారని, ఆ తర్వాత అధికారికంగా ఉద్యోగం నుంచి తొలగించనున్నట్లు తెలిసింది. అయితే, వీరిలో ఎక్కువ మందికి 60 రోజుల సమయమే ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. శాఖల పునర్వ్యవస్థీకరణలో భాగంగా దౌత్య ప్రాధాన్యాలపై దృష్టి పెట్టామని తాజా నోటీసుల్లో పేర్కొన్నట్లు సమాచారం. ఈ ప్రణాళికను అధ్యక్షుడు ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో పాటు వీరి మిత్రపక్షాలు ప్రశంసిస్తున్నప్పటికీ.. ప్రస్తుత, మాజీ



దౌత్యవేత్తలు మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విదేశాల్లో ఇప్పటికే ఉన్న ముప్పుతోపాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని తాజా చర్యలు బలహీనపరుస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ విభాగంలో ఉద్యోగాల కోతలను నిలిపివేయాలని కోరుతూ అమెరికన్ ఫారెన్ సర్వీసెస్ అసోసియేషన్ గత నెలలోనే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విదేశీ సేవలందించే ఈ విభాగానికి అంతరాయం కలిగించడం జాతీయ ప్రయోజనాలను ప్రమాదంలో పడేస్తుందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్లపై ప్రభావం పడుతుందని సంస్థ అధ్యక్షుడు టామ్ యజ్‌గెర్డీ పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వ వ్యయాల తగ్గింపు ప్రణాళికలో భాగంగా పెద్ద ఎత్తున ఫెడరల్ ఉద్యోగులను ట్రంప్ యంత్రాంగం తొలగిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే యూఎస్‌ఎయిడ్, రెవెన్యూ సర్వీసెస్‌తోపాటు అనేక విభాగాల్లో భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించారు. అయితే, ట్రంప్ దూకుడుకు కొన్ని స్థానిక న్యాయస్థానాల్లో చుక్కెదురు కాగా.. ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఈ కోతలకు మార్గం సుగమం చేసింది. ఈ నేపథ్యంలోనే మరోసారి ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను ట్రంప్ యంత్రాంగం మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.

# అక్కడ కేజీ చక్కెర రూ.7వేలు.. లీటర్ పెట్రోల్ రూ.2 వేలు!

**ఇంటర్నెట్ డెస్క్:** ఇజ్రాయెల్ చేస్తున్న భీకర యుద్ధంతో ఆర్థికంగా కుదేలైన గాజాలో పరిస్థితులు దారుణంగా మారినట్లు తెలుస్తోంది. ఆహారం, ఇంధనం, ఔషధాల కొరత ఎదుర్కొంటున్న పాలస్తీనియన్లకు కరెన్సీ కష్టాలు తీవ్రమయ్యాయి. యుద్ధం నేపథ్యంలో అక్కడి బ్యాంకులు, ఏటీఎంలు పనిచేయకుండా పోవడంతో తాజా పరిస్థితి తలెత్తింది. రోజువారీ ఖర్చులకు అవసరమైన నగదు కోసం మధ్యవర్తులను ఆశ్రయించాల్సి వస్తోంది. గతంలో ఐదు శాతం కమీషన్ తీసుకున్న దళారులు ఇప్పుడు 40 శాతానికి పెంచేశారని, దీంతో నిత్యవసరాలు కొనేందుకు ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందని పాలస్తీనా వాసులు వాపోతున్నారు. సాధారణంగా గాజా వాసులు చాలా లావాదేవీలకు ఇజ్రాయెల్ కరెన్సీ షెకెల్‌ను ఉపయోగిస్తారు. అయితే, యుద్ధం నేపథ్యంలో పాలస్తీనియన్లకు నగదు సరఫరాను టెల్ అవీవ్ నిలిపి వేసింది. ఇలా ఓవైపు కొత్త కరెన్సీ నిలిచిపోగా.. చిరిగిపోయిన, పాడైన నోట్లను వ్యాపారులు అనుమతించకపోవడం స్థానికులకు మరింత ఇబ్బందిగా మారింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, భారీ నిరుద్యోగిత, పొదుపు చేసుకున్న డబ్బు కూడా ఖర్చు కావడం వంటివి ఆయా కుటుంబాలపై మరింత భారాన్ని మోపుతున్నాయి.

**నగదు కొరత ఎందుకు..?**

హమాస్ ఆయుధాల కొనుగోలు సామర్థ్యాన్ని తగ్గించడంలో



భాగంగా ఇజ్రాయెల్ గాజాలోకి నగదును నిలిపివేసినట్లు సమాచారం. ఇదే సమయంలో స్థానికంగా ఉండే సంపన్న కుటుంబాలు బ్యాంకుల నుంచి డబ్బులు ఉపసంహరించుకొని దేశం విడిచి వెళ్లిపోయారనే వాదన ఉంది. విదేశీ వ్యాపారులు కూడా వస్తువుల విక్రయాలకు నగదునే డిమాండ్ చేస్తుండటం కొరతకు కారణాలని నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుంటున్న బ్రోకర్లు షెకెల్స్‌ను డాలర్‌లోకి మార్చేందుకు భారీగా కమీషన్ తీసుకుంటున్నారు. ప్రారంభంలో ఐదు శాతం తీసుకోగా.. ఇప్పుడు 40 శాతానికి పెంచేశారని స్థానికులు వాపోతున్నారు. నిత్యావసరాలు కొనేందుకు భారీగా చెల్లించాల్సి వస్తోందన్నారు.

**కేజీ చక్కెర రూ.7వేలు..**

"రవాణాతోపాటు కూరగాయలు, ఆహారం, నీరు, ఔషధాలు.. ఇలా ఏది కొనాలన్నా నగదు అవసరం. దీని కోసం అన్నీ అమ్ముకోవాల్సి వస్తోంది. పిండి, ఆహారపదార్థాలు కొనేందుకు నా బంగారాన్నే అమ్మేశా" అని షాహిద్ అజ్జూర్ అనే మెడికల్ షాప్ యజమాని వాపోయారు. యుద్ధంతో తన వ్యాపారమంతా నాశనమైందన్న ఆయన.. ప్రస్తుతం కుటుంబ పోషణకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. గతంలో రెండు రోజులకు నాలుగు డాలర్లు ఖర్చు అయితే, ఇప్పుడది 12 డాలర్లకు పెరిగిందన్నారు. చక్కెర ధర భారీగా పెరిగిపోయిందని, యుద్ధానికి ముందు కిలో ధర 2 డాలర్లుగా ఉండగా ఇప్పుడది 80–100 డాలర్లు పలుకుతోందని మరో స్థానికుడు పేర్కొన్నాడు. లీటరు పెట్రోల్ 25 డాలర్లుగా ఉందని చెప్పాడు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం.. 2024 చివరలో గాజాలో 80 శాతం మంది నిరుద్యోగులే ఉండగా.. ఇప్పుడది మరింత ఎక్కువైంది. గతేడాది అక్కడ ద్రవ్యోల్బణం 230 శాతం పెరిగింది. అయితే, ఈ ఏడాది జనవరిలో కాల్పుల విరమణతో అది స్వల్పంగా తగ్గినప్పటికీ.. ఒప్పందం నుంచి ఇజ్రాయెల్ వైదొలగడంతో మళ్లీ భారీగా పెరిగింది. మరోవైపు నగదు సంక్షోభం నుంచి బయటపడేందుకు చర్యలు చేపట్టిన పాలస్తీనా వాణిజ్య విభాగం.. గతేడాది డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. అయితే, అది కొంత మందికే చేరువైనట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి

# ఆరేళ్ల పాపను పెళ్లాడాడు.. మూడేళ్లు ఆగాలన్న సర్కారు!

**తాలిబన్ల అఫ్గాన్‌లో ఘోరం**

తాలిబన్ల అఫ్గానిస్తాన్‌లో బాల్య వివాహాలు నానాటికీ విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. ఆ ఘోరాల పరంపరకు పరాకాష్ట వంటి ఉదంతం తాజాగా దక్షిణ అఫ్గాన్‌లో చోటుచేసుకుంది! 45 ఏళ్ల వయసున్న ఓ ప్రబుద్ధుడు ఆరేళ్ల పాపను పెళ్లాడాడు. కాసుల కక్కుర్తితో తండ్రే ఆ చిన్నారిని పెళ్లి పేరిట ఇలా సదరు కామాంధునికి కట్టబెట్టాడట. ఇదే ఘోరమంటే, దీనిపై తాలిబన్ సర్కారు మరీ అరాచకంగా స్పందించింది. 'నువ్వు చేసిన పని మమ్మల్ని షాక్‌కు గురి చేసింది. అంత చిన్న వయసు పాపను పెళ్లాడకుండా ఉండాల్సింది. కనీసం తనకు తొమ్మిదేళ్లు వచ్చేదాకా, అంటే మరో మూడేళ్ల దాకా కాపురానికి తీసుకెళ్లడానికి వీల్లేదు' అని సదరు నవ వరుడిని ఆదేశించింది. అతనితో పాటు పాప తండ్రిని లాంఛనంగా అరెస్టు చేసింది. అమెరికాకు చెందిన అఫ్గాన్ సంస్థ ఏఎంయూ.టివి ఈ మేరకు పేర్కొంది. మనవాడికి అప్పటికే రెండు పెళ్లిళ్లయ్యాయట. పాప



ప్రస్తుతానికి తల్లి దగ్గరే ఉన్నట్టు స్థానిక మీడియా పేర్కొంది. ఇదెక్కడి పాడు పని అంటూ సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేగుతోంది. చిన్న పాప పక్కన పెళ్లి దుస్తుల్లో ఉన్న వరుని ఫొటోలు వైరల్‌గా మారాయి. మానవ హక్కుల సంఘాలు కూడా తాలిబన్ల తీరుపై దుమ్మెత్తిపోస్తున్నాయి.

**రూపురేఖలను బట్టి రేటు!**

అఫ్గాన్‌లో అమల్లో ఉన్న దుర్మార్గమైన వాల్వార్ సంప్రదాయం మేరకు ఈ పెళ్లి జరిగింది. ఇందులో వధువు శరీరాకృతి, చదువు తదితరాల ఆధారంగా తనకు ధర నిర్ణయిస్తారు. అది చెల్లించిన వాడికిచ్చి పెళ్లి చేస్తారు. 2021లో తాలిబన్లు అఫ్గాన్‌ను హస్తగతం చేసుకున్న నాటినుంచీ బాల్య వివాహాలు పెచ్చరిల్లాయి. దుర్భర దారిద్ర్యం దీనికి తోడైంది. పిల్లలను పెంచలేక తల్లిదండ్రులు ఇలా ఆడపిల్లలను పెళ్లి సాకుతో అయినకాడికి అమ్ముకుంటున్నారు. దేశంలో అమ్మాయిలకు అసలు కనీస వివాహ వయసు నిబంధనే లేదు. అమ్మాయిల చదువుపై నిషేధం విధించడంతో అఫ్గాన్‌లో కొన్నేళ్లుగా బాల్య వివాహాలు దేశంలో ఏకంగా 45 శాతానికి పెరిగినట్టు ఐరాస నివేదిక పేర్కొంది.

## భారత్‌కు నష్టం కలిగిందని రుజువు చేయగలరా?



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సమయంలో పాకిస్థాన్ జరిపిన దాడుల్లో భారత్‌వైపు భారీగా నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. భారత్‌కు నష్టం జరిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా అని సవాల్ విసిరారు. చెన్నైలో జరిగిన ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవ కార్యక్రమంలో అజిత్ ధోవల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 23 నిమిషాల పాటూ జరిగిన ఈ ఆపరేషన్‌లో సరిహద్దుకు దూరంగా పాకిస్థాన్‌లోపల ఉన్న తొమ్మిది ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేసినట్లు చెప్పారు. అందులో ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని.. నిర్దేశించిన లక్ష్యాలను ఖచ్చితత్వంతో ఛేదించినట్లు వివరించారు. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌పై పాక్ అలా దాడి చేసింది. ఇంత నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసింది. కానీ భారత్‌కు ఈ ఆపరేషన్‌లో ఎలాంటి నష్టం జరగలేదు. ఏ ఒక్కటీ ధ్వంసం కాలేదు. భారత్‌కు నష్టం జరిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా..? దాడి తర్వాత పాక్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా రాలేదు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై చిన్నగీత కూడా పడలేదు' అని అజిత్ ధోవల్ వ్యాఖ్యానించారు.

## 22 మంది మావోయిస్టుల లొంగుబాటు



**చత్తీస్‌గఢ్:** తమతో చర్చలు జరపాలన్న మావోయిస్టుల విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. మావోయిస్టులు లొంగిపోవాల్సిందేనని, లేకపోతే ఏరివేత తమ ముందున్న లక్ష్యమని కేంద్రం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో విడతల వారీగా మావోయిస్టులు లొంగిపోతున్నారు. తాజాగా మరో 22 మంది మావోయిస్టులు లొంగిపోఆయరు. ఈరోజు(శుక్రవారం,. జూలై 11) నారాయణపూర్ ఎస్పీ ఎదుట మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన 22 మంది మాదోయిస్టుల్లో 8 మంది మహిళలున్నారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ. 37 లక్షల రివార్డ్ ఉంది. వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో మావోయిస్టులు సరెండర్ అవుతున్నారు. గత నెలలో కొత్తగూడెం ఎస్పీ ముందు 12 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులున్నారు. గత ఏడు నెలల్లో 310కి పైగా మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టు అగ్రనేతలు ఎక్కడున్నారు.. వారి కదలికలు ఎలా ఉన్నాయనే దానిపై పోలీస్ ఇంటెలిజెన్స్ విభాగం తీవ్రంగా శ్రమిస్తోంది. ఇందుకోసం మానవ వనరులతోపాటు ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తోంది. ఈ క్రమాన అనేక మంది అగ్రనేతలకు సంబంధించిన జాడ తెలిసిన వెంటనే కూంబింగ్ మొదలుపెట్టారు. మావోలకు పట్టున్న ప్రాంతాల నుంచి వారిని బయటకు రప్పించేలా వ్యూహాత్మకంగా సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు. భద్రతా దళాలకు ప్రతికూల పరిస్థితులు తక్కువగా ఉండే చోటుకు మావోలు వచ్చాక కూంబింగ్ తీవ్రతరం చేశారు. ఈ ఏడాది అగ్రనేతలు చనిపోయిన ఎదురుకాల్పుల్లో ఈ తరహా వ్యూహాలనే ఎక్కువగా అమలు చేసినట్టు సమాచారం. ఇదే మాదిరి మడావి హిడ్మా, బార్సే దేవా విషయంలోనూ పది రోజుల కిందట ఆపరేషన్ మొదలైనట్టు తెలుస్తోంది.


## భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలం



**భువనేశ్వర్:** భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం నుంచి లౌకికవాదం, సామ్యవాద స్ఫూర్తిని తొలగించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భువనేశ్వర్‌లో శుక్రవారం నిర్వహించిన 'సంవిధాన్ బచావో' కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలమయ్యాయని మండిపడ్డారు. భాజపా ప్రభుత్వం ప్రజల హక్కుల్ని కాలరాస్తోందని దుయ్యబట్టారు. తమ హక్కుల కోసం దళితులు, ఆదివాసీలు, యువత ఎలా పోరాడాలో తెలుసుకోవాలన్నారు. ఒడిశాలోని ప్రభుత్వ అధికారులు, దళితులపై భాజపా మద్దతుదారులు దాడులకు దిగుతున్నారని, ఇది సరికాదని ఖర్గే హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలో దేశవ్యాప్తంగా 160 ప్రభుత్వరంగ సంస్థల్ని ఏర్పాటు చేస్తే.. భాజపా ప్రభుత్వం వాటిలో 23 సంస్థల్ని ప్రైవేటీకరణ చేసిందని మండిపడ్డారు. ఎన్డీయే ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం పని చేయడం లేదని, ప్రైవేటు వ్యక్తులకు వత్తాసు పలుకుతోందని విమర్శించారు.

## హమాస్‌కు ఇది హనీమూన్ పీరియడ్..

## నెతన్యాహు స్ట్రాంగ్ వార్నింగ్



**టెలీ అవీవ్:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పులు విరమణ ఒప్పందం విషయమై ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు చేశారు. 60 రోజుల పాటు తాత్కాలిక కాల్పుల విరమణలో భాగంగా బందీల విడుదల సక్రమంగా జరగని పక్షంలో హమాస్‌ను సమూలంగా నాశనం చేస్తామని నెతన్యాహు హెచ్చరించారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తాజాగా హమాస్ చెరలో ఉన్న బందీల కుటుంబ సభ్యులను కలిశారు. అనంతరం, నెతన్యాహు మాట్లాడుతూ.. హమాస్ చెరలో ఉన్న బందీలను కచ్చితంగా తిరిగి తీసుకువస్తాం. తాత్కాలిక కాల్పుల విరమణ సమయంలో సాధ్యమైనంత వరకు బందీలను విడిపిస్తాం. హమాస్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం ఇంకా ముగియలేదు. తాత్కాలిక కాల్పుల విరమణ మా ప్రభుత్వ అంతిమ లక్ష్యాన్ని సాధించకుండా నిరోధించింది. ఇరాన్‌పై చారిత్రాత్మక విజయం తర్వాత హమాస్ విషయమై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాతో చర్చలు జరిపారు. అందులో భాగంగానే ఇజ్రాయెల్ కాల్పుల విరమణకు అంగీకరించింది. చర్చల తర్వాత 60 రోజుల కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నామని తెలిపాం. గాజాలో పూర్తి నిరాయుధీకరణ, సైనికీకరణను తొలగించడం, బంధీలను విడుదల చేయడం వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. 60 రోజుల సమయంలో ఇవన్నీ జరిగితే ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేయదు. ఒకవేళ హమాస్ కనుక మళ్లీ కాల్పులు విరమణను ఉల్లంఘిస్తే.. ఈసారి ఇజ్రాయెల్ దాడులు మరింత బలంగా ఉంటాయి. హమాస్‌ను లేకుండా చేసి ఇజ్రాయెల్ భద్రతను పునరుద్ధరించే వరకు మేము ఆగము' అని హెచ్చరించారు. ఉగ్రవాదంపై పోరాటంలో ఇజ్రాయెల్‌కు చాలా గొప్ప విజయాలు ఉన్నాయి. ఇజ్రాయెల్ యోధుల ధైర్యసాహసాల కు ధన్యవాదాలు. మేము హమాస్ సైనిక సామర్థ్యాలను చాలావరకు నిర్వీర్యం చేశాం. హమాస్ విషయంలో మేము దౌత్యం, సైనిక శక్తి కలయిక ద్వారా పనిచేయాలనుకుం టున్నాము. దౌత్యం పని చేయకపోతే సైనిక శక్తి తమ పని తాము చూసుకుంటుందని హెచ్చరించారు. ఏదో ఒక విధంగా ఇజ్రాయెల్ అనుకున్న లక్ష్యాన్ని చేరుతుందని స్పష్టం చేశారు.

మా కలం - సామాన్యుడి బలం RNI No : APTEL/2010/15906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# అమ్మ, పెద్దమ్మ ఇద్దరూ కావాలి

-మొదటిపేజీ తరువాయి

"రాష్ట్ర భాష"గా అభివర్ణించారు, ఇది భారతదేశంలోని వివిధ సంస్కృతులను, భాషలను ఒక కామన్ థ్రెడ్‌గా కలుపుతుందని పేర్కొన్నారు. "మన దేశంలో వివిధ సంస్కృతులు ఉంటాయి. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుంది. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు? హిందీని ప్రేమిద్దాం, మనదిగా భావిద్దాం." అని పిలుపునిచ్చారు. హిందీని నేర్చుకోవడం ద్వారా భారతీయులు మరింత బలపడతారని, ఇది జాతీయ సమైక్యతకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. "హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదు, మరింత బలపడటం" అని పవన్ స్పష్టం చేశారు. ఇంగ్లీష్ నేర్చుకోవడం వలనే కదా ఐటీ రంగంలో అందిపుచ్చు కోగలిగాం. అలాంటిది దేశం మొత్తం మీద ఎక్కువ శాతం జనాభా మాట్లాడే హిందీ భాష నేర్చుకోవడం వల్ల ప్రయోజనమే కానీ నష్టం వచ్చే పరిస్థితి ఏం లేదన్నారు. తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం వంటి భారతీయ భాషలను మాతృభాషలుగా గౌరవించాలని, అయితే హిందీని



"పెద్దమ్మ" లాంటి భాషగా భావించాలని సూచించారు. ఇంట్లో మాతృభాషను మాట్లాడవచ్చని, కానీ రాష్ట్ర , దేశ సరిహద్దులను దాటినప్పుడు హిందీ రాష్ట్ర భాషగా ఉపయోగపడుతుందని అన్నారు. హిందీపై రాజకీయాలు చేయడం సరికాదని, కొందరు దీనిని రాజకీయ అస్త్రంగా ఉపయోగిస్తున్నారని ఆయన విమర్శించారు. విదేశీయులు భారతీయ భాషలను నేర్చుకుంటున్న సమయంలో, భారతీయులు హిందీపై భయం లేదా ద్వేషం చూపడం దురదృష్టకరమని అన్నారు. "ఒకపక్క విదేశీయులు మన భాషలు నేర్చుకుంటుంటే, మనకు మన హిందీ భాషపై ఎందుకు భయం, ద్వేషం చూపిస్తున్నామని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఉదాహరణకు సినిమాల పరంగా చూసుకుంటే సౌత్ ఇండియన్ సినిమాలలో 31 శాతం శాతం సినిమాలు హిందీలో డబ్ అయ్యి ఆదాయం వస్తుంది. ఇలా వ్యాపారాలకు హిందీ కావాలి, నేర్చుకోడానికి మాత్రం హిందీతో ఇబ్బందేంటి అని పవన్ ప్రశ్నించారు. ఖుషీ సినిమాలో ఏ మేర జహా అని ఎందుకు పెట్టాలంటే అప్పట్లోనే నాకు హిందీ భాష పైన ఉన్న గౌరవం. ఒక తెలుగు సినిమాలో హిందీ పాట పెట్టాల్సిన అవసరం ఎందుకు ఒచ్చింది అంటే మాతృ భాష తెలుగు ఐతే రాష్ట్ర భాష హిందీ ఇది చెప్పడానికే చేసాను అలా అని తెలిపారు. తమిళనాడు, కర్ణాటకతో పాటు మహారాష్ట్రలోనూ హిందీ వివాదం ఉంది. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ హిందీని రాష్ట్ర భాషగా, జాతీయ సమైక్యతకు సాధనంగా సమర్థిస్తూ, మాతృభాషలకు గౌరవం ఇవ్వాలని సూచించడం ఆసక్తికరంగా మారింది.

# పాదయాత్రలే తారక మంత్రమా

-మొదటిపేజీ తరువాయి

పునరుద్ధరించేందుకు ఒక వ్యూహంగా ఖరారు చేసుకున్నారు. ఈ పాదయాత్ర జిల్లా స్థాయి సమావేశాలు , ప్లీనరీ సమావేశం తర్వాత ప్రారంభమవుతుందని ఇప్పటికే ప్రకటించారు. గతంలో జగన్ ప్రజా సంకల్ప యాత్ర పేరుతో 2017 నుంచి 2019 వరకు 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. 341 రోజులలో 134 నియోజకవర్గాల గుండా పాదయాత్ర సాగింది. ఈ సారి పాదయాత్ర కూడా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ స్థాయిలో ప్రజలతో మాట్లాడుతూ సాగుతుందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పాదయాత్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాలను కవర్ చేస్తుందని, ప్రత్యేకించి రైతులు, మహిళలు, యువత, మరియు వెనుకబడిన వర్గాల సమస్యలపై దృష్టి సారిస్తుందని జగన్ చెబుతున్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో జూఖీఅఖ 151 నుండి 11 సీట్లకు పడిపోయింది. జగన్ తన పార్టీని పునరుద్ధరించేందుకు ఈ పాదయాత్ర మాత్రమే మార్గంగా భావిస్తున్నారు. పాదయాత్రకు ముందు, జగన్ జిల్లా స్థాయి పర్యటనలు చేపడతారు. ఏపీ రాజకీయాల్లో పాదయాత్రలకు ఓ ప్రత్యేకమైన స్థానం ఉంది. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేయడం ద్వారా 2014లో అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత ప్రతి ఎన్నికకు ముందు ప్రతిపక్ష నేతలు పాదయాత్ర చేయడం కామన్‌గా వస్తోంది. 2009లో చంద్రబాబు పాదయాత్ర చేయ లేదు కానీ.. బస్సు యాత్ర చేశారు. అయితే ఆ ఎన్నికల్లో టీడీపీ గెలవలేకపోయింది. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు పాదయాత్ర చేశారు. ఆ సమయంలో జగన్మోహన్ రెడ్డి జైల్లో ఉన్నారు. జగన్ మోహన్ రెడ్డికి బదులుగా ఆయన సోదరి షర్మిల రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పాదయాత్ర చేశారు. కానీ టీడీపీ విజయం సాధించింది. ఆ తర్వాత 2019 ఎన్నికల కోసం జగన్ పాదయాత్ర చేశారు. ఆయన ఘన విజయం సాధించారు. మళ్లీ 2024 ఎన్నికల కోసం టీడీపీ కోసం నారా లోకేష్ పాదయాత్ర చేశారు. టీడీపీ ఘన విజయం సాధించింది. అదే ట్రెండ్ ను కొనసాగిస్తూ.. రెండేళ్ల పాటు పాదయాత్ర చేయాలని జగన్ నిర్ణయించుకున్నారు.



# జనమే బలం





**అమరావతి,**

జనమే బలమని, జనాభా పెరుగుదలకు త్వరలో మంచి పాలసీ తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం వెలగపూడి సచివాలయంలో నిర్వహించిన మొదటి అమరావతి సమ్మిట్‌కు ఆయన హాజరయ్యారు. 'జనాభా నిర్వహణ విధానం- ప్రతి కుటుంబం ముఖ్యం - మీ అభిప్రాయం వర్గదర్శనం' అనే భావనతో రపొందింన సర్వేను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తితో ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. 'ఒకప్పుడు నేను కుటుంబ నియంత్రణను ప్రోత్సహించాను. ఇప్పుడు జనాభా వృద్ధి కావాలని కోరుతున్నాను. దేశానికి బలమైన ఆర్థిక వనరు జనాభాయే. జనాభా నియంత్రణపై కాదు.. నిర్వహణపై దృష్టి సారించాలి. జనాభాను భారంగా కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చింది." అని చంద్రబాబు తెలిపారు. వికసిత భారత్ -2047, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు జనాభా పెరుగుదల ఎంతో కీలకమన్నారు. రాబోయే 20 ఏళ్లలో వచ్చే పెనుమార్పులకు అంతా సిద్ధంగా ఉండాన్నారు. అభివృద్ధి ఉన్న చోటుకు ప్రజలు ఎలా వలస వస్తారనడానికి హైదరాబాద్ ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. ఇంకా ఏమన్నారంటే...

**చైనానూ వెనక్కునెట్టాం**

"జనాభా ఎప్పటికీ భారం కాదు. అదే మనకు తిరుగులేని ఆస్తి. 140 కోట్ల జనాభాతో మన దేశం చైనాను వెనక్కు నెట్టింది. అయితే, ప్రపంచవ్యాప్తంగా జనాభాతోపాటు జననాల రేటు కడా తగ్గిపోతోంది. యువశక్తి తగ్గిపోయి వృద్ధులు పెరుగుతున్నారు. ఏ దేశంలో వయెజన సమస్య వస్తుందో అక్కడ వృద్ధిరేటు నిలిపోతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని, పిల్లలను కనేవారికి కొన్ని దేశాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. జపాన్‌లో పిల్లలు స్కల్‌కు వెళ్లేవరకు చైల్డ్ కేర్ సేవలను అందించడంతోపాటు చదువుకు ఆర్థిక సాయం లేదా ఉచిత విద్య అందిస్తున్నారు. ఎక్కువ మంది పిల్లలుంటే ఇల్లు కట్టుకునేందుకు ఆర్థికసాయంతోపాటు తక్కువకు ఇల్లు అద్దెకు ఇస్తున్నారు. దక్షిణ కొరియలో నెలవారీగా ప్రత్యక్ష నగదు బహుమతులు అందించడంతోపాటు వివాహం, కాన్పులకు సాయం చేస్తున్నారు. సింగపూర్‌లో బేబీ బోనస్ స్కీమ్ కింద పుట్టిన ప్రతి శిశువుకు కొంత నగదు అందిస్తున్నారు. వ్యచ్ సేవింగ్స్ కింద ప్రభుత్వ సొమ్మును జోడించి పిల్లల ఖాతాల్లో వేస్తున్నారు. రష్యాలో రెండో బిడ్డను కంటే ఫ్రీ హెల్త్‌కేర్ కింద గర్భిణీలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. హంగేరీలో నలుగురి కంటే ఎక్కువ పిల్లలు ఉన్న వారికి జీవితాంతం ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తున్నారు. చైనాలో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే ర.12 లక్షలు సాయం చేస్తున్నారు. మన వద్ద ఖర్చులు పెరుగుతున్నాయని పిల్లల్ని కనడానికి ఎక్కువమంది ఇష్టపడటం లేదు. ఈ పరిస్థితి వరాలి. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. కుటుంబ వ్యవస్థ మనకు వారసత్వంగా వచ్చింది. గత కొన్నేళ్ల వరకు ఇంట్లో ప్రతి ఒక్కరికీ 5 కేజీలు చొప్పున బియ్యం ఇచ్చేవాళ్లం. ఐదుగురు ఉంటే 25 కేజీలు ఇచ్చేవాళ్లం. అంతకంటే ఎక్కువ మంది ఉంటే బియ్యం ఇచ్చేవాళ్లం కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి వరింది. ఒక కుటుంబంలో పది మంది ఉన్నా 50 కేజీల కంటే ఎక్కువ ఇచ్చే దానిపై ఆలోచిస్తున్నాం. నేను మహిళా పక్షపాతిని. ఇంటికే పరిమితమైన మహిళల కోసం నేను డ్వాక్రా, మెప్మా సంఘలు పెట్టి ఆర్థిక చేయత అందించాను. నా తల్లి కట్టెల పొయ్యిపై వంట చేసేటప్పుడు పడిన కష్టం చసి ఏ ఆడబిడ్డకు అలాంటి కష్టం రాకడదని దేశంలోనే మొదటిసారిగా దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం.

**కుప్పంలో తొలి జనాభా నిర్వహణ సంస్థ..**

కుప్పంలో మైనా మహిళా ఫౌండేషన్ అనే సంస్థ జనాభా నిర్వహణ కోసం పనిచేస్తోందని సీఎం తెలిపారు. ఇలాంటి సంస్థ రాష్ట్రంలోనే మొదటిదని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్రదేవ్, ఉన్నతాధికారులు పీయశ్ కువర్, ఎంటీ కృష్ణబాబు, సర్యకువరి, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కువర్, రావంజనేయులు, మైనా మహిళా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుహానీ జలోటా, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ ఎమ్.ప్రకాశమ్మ, సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో ఇద్దరు పిల్లలకే అత్యధికుల ఓటు

శుక్రవారం సచివాలయం వద్ద నిర్వహింన సమావేశంలో 'జనాభా నిర్వహణ విధానం... ప్రతి కుటుంబం ముఖ్యం... మీ అభిప్రాయం వర్గదర్శనం' అనే కాన్సెప్టతో సర్వేను ప్రారంభించారు. హాజరైన వారికి అక్కడి టేబుళ్లపై ఉంచిన క్యఆర్ కోడ్‌ను తమ సెల్‌ఫోన్‌లో స్కాన్ చేయాలని సూంచారు. స్కాన్ చేయగానే.. తెలుగు, ఇంగ్లీషు భాషల్లో కనిపింన 9 ప్రశ్నలకు సమాధానాలు పూర్తి చేయాలన్నారు. అలా సభికుల నుం సేకరించిన అభిప్రాయాలను సీఎం సభాముఖంగా వెల్లడించారు. ఈ సర్వే సందర్భంగా ఇద్దరు పిల్లలుండాలని 67.41 ్న మంది, ఒక్కరే ఉండాలని 12.34్న, ముగ్గురు ఉండాలని 19.88 శాతం మంది అభిప్రాయపడ్డారని సీఎం వివరించారు.

## తూర్పు ఫ్యాన్‌లో పదనిసలు

**రాజమంద్రి :** మ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీకి చాలా పట్టుంది అంటుంటారు. నాయకత్వపరంగా కూడా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బలమైన నాయకులు ఉండడం, సీనియర్లు ఉండడం కూడా కలిసొచ్చే అంశం. అయితే ఈ బలమైన నాయకుల్లో ఇప్పుడు సఖ్యత కొరవడి పార్టీ కార్యక్రమాల్లోనే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే పరిస్థితికి వచ్చారట. రాజమంద్రి నుంచి అమలాపురం వరకు ఇదే వరుస అంటున్నారు పరిశీలకులు. పైకి ఒకే వేదికపై కలిసికట్టుగా కూర్చున్నప్పటికీ ఒకరిని చూస్తే మరొకరికి విపరీతమైన చిరాకు కలుగుతోందని అంటున్నారు. ఆ కొద్ది సమయం ఓపిక పడుతున్నారట. ఇలా పార్టీలో ముఖ్య నాయకత్వం నుంచి ద్వితీయ శ్రేణి నాయకత్వం వరకు ఇదే తంతు అంటూ పార్టీలోనే అసహనం వ్యక్తం చేస్తున్నారు కొందరు. ఇలా అయితే ఎలా? పార్టీలోనే సఖ్యత లేదు. ఇక వచ్చే ఎన్నికల్లో ఎలా నెగ్గుకురాగలుగుతాం.? అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారట..ఒకప్పటి కాంగ్రెస్ పార్టీలో రాజమంద్రి అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది జక్కంపూడి రామ్మోహనరావు ఫ్యామిలీనే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆయనకు అంతటి ప్రాధాన్యతనిచ్చారు. ఆయన మరణానంతరం ఆయన సతీమణి జక్కంపూడి విజయలక్ష్మి, కుమారుడు రాజా ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఆ తరువాత వైసీపీలో వచ్చిన జక్కంపూడి కుటుంబం జగన్‌కు అత్యంత సన్నిహితులుగా మారారు. ఈ క్రమంలోనే 2019 ఎన్నికల్లో వైసీపీలోకి ఒక్కసారిగా ఎంట్రీ ఇచ్చిన మార్గాని భరత్ పార్టీలోకి వచ్చిందే తడవుగా రాజమంద్రి ఎంపీ సీటు దక్కించుకున్నారు. వైసీపీ గాలిలో ఎంపీగా గెలవడం జరిగిపోయింది. రాజకీయ సమీకరణాలతో జక్కంపూడి రాజాను రాజమంద్రి పక్కనే ఉన్నటువంటి రాజానగరం నియోజకవర్గానికి పంపించారు. రాజమంద్రి అర్బన్, రాజమంద్రి రూరల్ స్థానాలు టీడీపీ కైవసం చేసుకోవడంతో ఎంపీగా గెలిచిన మార్గాని భరత్‌కు కలిసొచ్చింది.రాజమంద్రిలో అధికార పార్టీ తరపున ఒక్క ఎంపీ భరత్ ఉండడంతో తిరుగులేని పరిస్థితి తలెత్తింది. దీంతో ఒకప్పుడు రాజమంద్రి పరిసర ప్రాంతాల్లో తన అనుచరులకు అన్యాయం జరుగుతుందంటూ జక్కంపూడి రాజా, అతని సోదరుడు గణేష్ ఆరోపించడం, భరత్, జక్కంపూడి ఫ్యామిలీ మధ్య పూడ్చలేని అగాధం ఏర్పడింది. ఈ క్రమంలోనే ఒకరిపై ఒకరు ప్రెస్‌మీట్‌లు పెట్టుకుని మరీ ఆరోపణలు చేసుకున్నారు. ఎన్నికలకు ముందు రాజమంద్రి అర్బన్ నియోజకవర్గం భరత్‌కు అప్పగించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఎన్నికల తరువాత కూడా ఒకే పార్టీలో ఉన్నా మార్గాని భరత్, జక్కంపూడి రాజా సోదరుల మధ్య మాటల యుద్ధం జరుగుతూనే ఉంది. మార్గాని భరత్‌పై జక్కంపూడి రాజా, అతని సోదరుడు గణేష్ పలు ఆరోపణలు చేయడం, అదే

## నల్లపురెడ్డిపై కేసు పూర్తి వివరాలు ఇవ్వండి పోలీసులకు హైకోర్టు ఆదేశం

-మొదటిపేజీ తరువాయి





ఏడేళ్లలోపు శిక్షకు వీలున్న కేసులలో ఆందోళన ఎందుకని ప్రశ్నించారు. పబ్లిక్ ప్రాసిక్యటర్ మెండ లక్ష్మీనారాయణ వాదనలు వినిపిస్త.. కేసు మొదటిసారి విచారణకు వచ్చిందని, వివరాలు తెప్పించుకొని కోర్టు ముందు ఉంచేందుకు సమయం ఇవ్వాలని కోరారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయమర్తి తదుపరి విచారణను వాయిదా వేశారు. ప్రసన్నకువర్‌రెడ్డి తనను అసభ్య పదజాలంతో దషించారని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.

## జగన్ రోడ్డు మీదకొస్తే తలకాయలు.. మామిడికాయలు పగలాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

నివ్వరు పోయే విధంగా ఉందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా మెయిల్స్ చేసిన ఉదయ భాస్కర్‌పై కేసులు పెట్టి తీరతామని స్పష్టం చేశారు. ఉదయ భాస్కర్ దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టారని మండిపడ్డారు. బంగారుపాళ్యంలో ట్రాక్టర్ లాక్కొచ్చి మరీ వైసీపీ చేసిన ట్రిక్స్ అన్నీ డ్రోన్ కెమెరాల్లో బయటపడ్డాయన్నారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెటకారం తగ్గించుకుంటే మంచిదని హితవుపలికారు. బుగ్గన నోటికి వచ్చినట్లు పార్టీలో అస్తిత్వం కోసం మాట్లాడుతున్నారని.. ఇప్పటికైనా బుర్రకథలు ఆపాలన్నారు. దోమల మీద యుద్ధం, గాల్లో యుద్ధం మీరు చేశారని... అందుకే ప్రజలు కాల్చివాత పెట్టారని ఎద్దేవా చేశారు. దొంగ ఈ-మెయిల్స్ పంపిన వారిపై కేసు పెడతామని స్పష్టం చేశారు. జగన్ రోడ్డు మీదకు వస్తే ఆయన కారు కింద తలకాయలు కానీ.. మామిడికాయలు కానీ పగలాల్సిందే అంటూ దుయ్యబట్టారు. చిత్తూరులో మామిడికాయలు కొనొద్దని ఫ్యాక్టరీలకు చెప్పారని.. ట్రాక్టర్ల నుంచి బలవంతంగా మామిడికాయలు కింద పారబోశారని... చివరికి డ్రోన్ కెమెరాలో దొరికి పోయారని విమర్శించారు. పెట్టుబడులు పెట్టవద్దని చెప్పారని మండిపడ్డారు. మెయిల్స్ పెట్టి రాష్ట్ర ప్రభుత్వం పరువు తీసే విధంగా చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. కాగా.. సుపారిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పయ్యావులతో పాటు రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గడిచిన సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు మంత్రి, ఎమ్మెల్యే తెలియజేశారు

## వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొచ్చాం

పాలకొల్లు: వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొచ్చామని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ హయాంలో వ్యవసాయశాఖను నిర్వీర్యం చేశారని విమర్శించారు. కష్టపడి పండించిన పంట విలువ జగన్‌కు ఏం తెలుసు?అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తున్నామన్నారు.

## సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులపై హెూంమంత్రి అనిత వార్నింగ్

**అనకాపల్లి జిల్లా:** సోషల్ మీడియాలో అభ్యంతరకర, తప్పుడు పోస్టులు పెడితే, చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ హెూంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. పిల్లలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. ఆడ, మగ అని తేడా ఉండకూడదని.. తల్లిదండ్రులు ఇద్దరిని సమానంగా చూడాలని సూచించారు హెూంమంత్రి అనిత. తాను ఒకప్పుడు టీచర్‌ని అని చెప్పడానికి గర్వంగా ఉంటుందని హెూంమంత్రి అనిత ఉద్ఘాటించారు. మా నాన్న నాకు ఇచ్చిన ఆస్తి చదువు అని చెప్పుకొచ్చారు. ఇవాళ(జులై11, శుక్రవారం) నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హెూం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెూం మంత్రి అనిత సన్మానించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత ప్రసంగించారు. కనిపించే దేవత అమ్మ.. అమ్మను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యను మించిన ఆస్తి లేదని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు.

## గవర్నర్‌తో సీఎం భేటీ

### ఏడాది పాలనలో సంక్షేమం, పెట్టుబడులపై వివరణ



**అమరావతి**

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. శుక్రవారం సాయంత్రం విజయవాడలోని రాజ్‌భవన్‌కు వచ్చిన సీఎం సువరు గంటసేపు గవర్నర్‌తో చర్చించారు. ఏడాదిలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణ, గంజాయి నిర్మలన కోసం చేపట్టిన చర్యలను గవర్నర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం రాజ్‌భవన్ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్ బయల్దేరి వెళ్లారు.

# జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షుడు షేక్ గయాజ్ బాషా

కనిగిరి స్వర్ణసాగరం జూలై 11

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలు జూలై 12 13 వ తేదీలలో కడపలో జరుగుతున్న నేపథ్యంలో జన విజ్ఞాన వేదిక గోడపత్రికను కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి గారు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక శాస్త్రీయ దృక్పథాన్ని శాస్త్రీయ ఆలోచన విధానాన్ని పెంపొందిస్తూ ప్రజలను చైతన్యం కలిగిస్తుందని ఉత్తమ పౌర సమాజ నిర్మాణం దిశగా జనవిజ్ఞాన వేదిక కృషి అభినందనీయమని అన్నారు.జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షుడు షేక్ గయాజ్ భాషా మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది నాయకులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని అదే రోజున నూతన కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అనేక తీర్మానాలు ఈ మహాసభలలో ప్రవేశపెడతామని అన్ని రాజకీయ పార్టీలు అన్ని ప్రజాసంఘాల ప్రతినిధులు అందరు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని ఆయన అన్నారు కాబట్టి జనవిజ్ఞాన వేదిక నాయకులందరూ మహాసభలకు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు కెటిసి పాపారాయుడు ఫణీంద్ర కుమార్ ఉపాధ్యాయులు సురేష్



గారు తదితర సిబ్బంది పాల్గొన్నారు.అన్ని కార్యక్రమాల్లో మాకు సహకరిస్తున్నటువంటి డాక్టర్ పెరుగు మురళి కృష్ణ గారు ఇంకా తదితర డాక్టర్లు కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎస్సైను కలిసిన టిడిపి నాయకులు



స్వర్ణ సాగరం ఓజిలి జూలై 11:

ఓజిలి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కుర్రా శ్రీకాంత్ ను శుక్రవారం మండలంలోని భట్లకనుపూరు పంచాయతీ టీడీపీ సీనియర్ నాయకులు బచ్చల రవీంద్రారెడ్డి , సగుటూరు టీడీపీ సీనియర్ నాయకులు బెల్లం వెంకటేశ్వర్ నాయుడు , ఓజిలి టిడిపి యువ నాయకులు అలిమిలి మల్లికార్జున్ రెడ్డి మర్యాద పూర్వంగా శుక్రవారం కలిశారు. ఎస్సైను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని నాయకులు ఎస్సై కి తెలిపారు.

# రొట్టెల పండగ సేవకులకు ప్రభుత్వ అవార్డు



నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 11

నెల్లూరులో ప్రతిష్టాత్మకంగా 5 రోజుల పాటునిర్వహించిన బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగ ముగింపు సందర్భంగా బుధవారం రాత్రి దర్గాలోని ఏపీ టూరిజం గెస్ట్ హౌస్ ఆవరణమునందు విశిష్ట సేవలు అందించిన వారిని ప్రభుత్వం సత్కరించింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నందు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పియంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సభ్యులు ప్రజలకు ప్రాధమిక వైద్య సేవలు అందించడంతోపాటు, పరిసరాల పరిశుభ్రత, స్వర్ణాల చెరువులో భక్తులకు ఇబ్బందులు కలగకుండా రొట్టెలు మార్చుకునే సమయంలో సహాయ సహకారాలు అందించడంలో విశేష కృషి చేయడం, ఇతర విషయాల్లో ప్రభుత్వ అధికారులకు తోడ్పడిన పీ.హెచ్.పీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, రూడ్స్ చారిటబుల్ సంస్థ చైర్మన్ షేక్ రసూల్ లకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్ వలీ మెమొంటో అందించి అభినందించారు. మెమెంటో స్వీకరించిన జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ ఐ.ఆర్.సి.ఎస్ మాజీ చైర్మన్ అన్నదాత వెంకట సుబ్రహ్మణ్యం సహకారంతో కార్యదర్శి మస్తానయ్య, ఏవో చంద్రశేఖర్, యంసి రాజేంద్రప్రసాద్ సహకారంతో ఈ మెమొంటో అందుకోవడం చాలా సంతోషదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఆర్సిఎస్ సిబ్బంది, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు, పి.ఎం.పి, ఆర్.ఎం.పి నాయకులు పాల్గొన్నారు.

# నేడు కోట మండలంలో విద్యుత్ అంతరాయం



కోట స్వర్ణసాగరం జూలై 11

రెండవ శనివారం కారణముగా విద్యానగర్ లోని 132 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మతులు జరుగుతున్నందున శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కోట మండలంలో విద్యుత్ అంతరాయం కలుగునని,తిరిగి మధ్యాహ్నం 2:30 నిమిషాలకు విద్యుత్ పునరుద్ధరణ జరుగుతుందని కోట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు.ఈ నేపథ్యంలో విద్యుత్ అంతరాయం సమయంలో వినియోగదారులు, వ్యాపారస్తులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని వారు కోరారు.

# "పేడూరు మోక్ష శ్రీ గ్రూపుకు' డ్రోన్' అందించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి



తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం జూలై 11

మండలం లోని పేడూరు గ్రామ మోక్ష శ్రీ గ్రూప్ కు చెందిన రైతు వెలిచెర్ల సుకుమార్ కు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంజూరైన డ్రోన్ ను అందజేశారు. ఇటీవల డ్రోన్ వినియోగంపై పది రోజులపాటు సుకుమార్ శిక్షణ పొంది ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణకు పూర్వవైభవం చేకూరుస్తుందన్నారు రైతాంగానికి మళ్లీ అందుబాటులో కి అనేక పథకాలు మంజూరైనట్లు వివరించారు. ఈ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

రైతాంగం స్థితిగతులు అధ్యయనం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం పట్ల అన్నదాతలు ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. వెలిచెర్ల సుకుమారును సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శిరీష రాణి టిడిపి నేతలు సోమశేఖర్ రెడ్డి నిమ్మల రమేష్ గౌడ్ రైతులున్నారు

# "బాలికల గురుకుల కళాశాల సమస్యలు పరిష్కరించండి"




## ఆత్మీయ సమావేశంలో ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం జూలై 11

మండలంలోని కోడూరు బాబా సాహెబ్ అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాల లో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర దృష్టికి తెచ్చారు. విద్యుత్ ఓల్టేజ్ సమస్య సమీపంలో ఉన్న రొయ్యలు హేచరీ కారణంగా కాలుష్యంగా మారుతున్న సాగునీటి జలాలు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని లిఖితపూర్వకంగా టిడిపి కార్యదర్శి దృష్టికి తెచ్చారు. దీంతోపాటు బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు స్టేజి నిర్మాణం మంజూరు చేయాలని కోరారు. ప్రిన్సిపాల్ విజ్ఞప్తిపై స్పందించిన సురేంద్ర మాట్లాడుతూ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తెచ్చి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత మాజీ కోడూరు నీటి సంఘం అధ్యక్షులు వీరబోయిన గంగాధర్ మాజీ ఎంపీటీసీ బైనబోయిన శ్రీనివాసులు మత్స్యకార నేత ఆవుల మునిరత్నం పోలంరెడ్డి ప్రభాకర్ రెడ్డి కళాశాల అధ్యాపక సిబ్బంది బాలికలు ఉన్నారు

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# విద్యార్థులకు చిన్నతనం నుండే విద్యతో పాటు క్రమశిక్షణను నేర్పాలి

## విద్యాశాఖ అధికారి దారా మస్తానయ్య



కోట స్వర్ణసాగరం జూలై 11

ప్రతి విద్యార్థికి చిన్నతనం నుండే విద్యతో పాటు మంచి నడవడిక క్రమశిక్షణను కూడా నేర్పించాలని కోట మండలం విద్యాశాఖ అధికారి దారా మస్తానయ్య పేర్కొన్నారు. శుక్రవారం కోట మండలం శ్యామసుందరపురం కాలనీలో గల ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ మస్తానయ్య తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనాలను ఆయన పరిశీలించి విద్యార్థులతో పాటు కలిసి భోజనం రుచి చూశారు. అనంతరం మధ్యాహ్న భోజన నిర్వహికులకు విద్యార్థులకు అందించే ఆహారంలో శుభ్రత,నాణ్యత ఖచ్చితంగా పాటించాలని సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ దారా మస్తానయ్య మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థికి చదువు వెలకట్టలేని ఆయుధమని విద్య వలన పేదరికాన్ని జయించవచ్చని అన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు స్నేహభావంతో మెలుగుతూ వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేసి విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.

# పదో తరగతి విద్యార్థినికి 5000 బహుమతి.

## ఎస్ఎంసి చైర్మన్ పందిటి మోహన్.

కనిగిరి స్వర్ణ సాగరం జులై 11




కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ నందు చదివి 2024–2025 సంవత్సరానికి గాను పదో తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ మార్కులు 585 సాధించిన తాతపూడి జూలీకి ఎస్ఎంసి చైర్మన్ పందిటి మోహన్ 5వేల రూపాయలను గురువారం జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి తులసి చేతుల మీదగా అందజేశారు ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ విద్యార్థులు వారి ఆలోచన విధానాలను జీవితంలో ఏ విధంగా తమ గమ్యస్థానాలను చేరుకోవాలో పదో తరగతిలోనే పునాదులు వేసుకోవాలని వారన్నారు విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్ తరాలు బాగుండాలంటే ఇక్కడ నుండి వారి యొక్క ఎదుగుదల ప్రారంభమవుతుందని అన్నారు, పదో తరగతి పరీక్షలకి మునుపు విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కులు ఎవరైతే సాధిస్తారో వారికి గతంలో ఇచ్చిన మాట మేరకు 5000 రూపాయలు ఇస్తానని తెలుపునందున ఈరోజు ఆ డబ్బులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి తండ్రి తాతపూడి జాన్సన్ ఉపాధ్యాయులు హరికృష్ణ, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# "రాష్ట్రస్థాయి 8వ ర్యాంక్ సాధించిన విద్యార్థి 'భార్గవ్ 'కు పాఠశాల ఆధ్వర్యంలో రూ20000 అందజేత



ఇందుకూరుపేట స్వర్ణసాగరం జూలై 11

మండలంలోని నరసాపురంఎం వి ఆర్ ఆర్ ఉన్నత పాఠశాలలోపదవ తరగతిలో593 మార్కులు సాధించినగుడిభార్గవ్ రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు జిల్లా స్థాయిలో మూడవ ర్యాంకు మరియు మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి పాఠశాలకు గుర్తింపు తెచ్చారు.ఈ సందర్భంగా భార్గవ్ నుఅభినందించే క్రమంలో ప్రధానోపాధ్యాయులు పి నాగేశ్వరరావు రూ 10,000వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ముజీర్ రూ 10,000మొత్తం రూ 20000ముఖ్య అతిథులు ఎంఈఓ 2సునీల్ చేతుల మీదుగా అందజేశారు.రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించడం ద్వారా మండలానికి గుర్తింపు తెచ్చిన భార్గవ్ ను ప్రోత్సహించినపాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులుషేక్ ముజీర్ ను గ్రామస్తులు అభినందించారు.ఈ సంవత్సరం కూడా భార్గవ్ బాటలో పదో తరగతి విద్యార్థులుఉత్తమ మార్కులు సాధించాలని ఆశీర్వదించారు

# నేడే విద్యుత్ మరమ్మతులు కారణంగా సరఫరా నిలిపివేత

## విద్యుత్ శాఖ ఏఈ వెల్లడి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జులై 11

తోటపల్లి గూడూరు మండలం కోడూరు విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో శనివారంఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నరుకూరు పోట్లపూడి చింతోపు ముంగల దొరువుచిన్న చెరుకూరు కొత్తపాలెం చెన్నపల్లి పాలెం ప్రాంతాలలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ తెలిపారువిద్యుత్ వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# బూత్ లెవల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం






## ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం జులై 11

రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గములలో భారత ఎన్నికల సంఘం – ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ (IIIDEM) ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ ( ఎలక్టోరల్ మేనేజ్మెంట్) శిక్షణ కార్యక్రమములు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా,ప్రకాశం జిల్లాలో 113 కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోతేదీ. 10.07.2025 న, కనిగిరి పట్టణ ప్రాంతము మరియు పామూరు మండల పరిధిలోని బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణా కార్యక్రమమును శ్రీయుత రెవెన్యూ డివిజనల్ అధికారి , కనిగిరి కార్యాలయము నందు నిర్వహించడ మైనది". ఈ కార్యక్రమమునకు కనిగిరి శ్రీయుత ఎన్నికల నమోదు అధికారి % రెవెన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధన్ రెడ్డి,కనిగిరి తహసీల్దార్ ఏవి.రవిశంకర్,ఎ ఎస్ ఓ పి.వి రమణారెడ్డి ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రవిచంద్ర (ట్రైనర్)నాగేశ్వరావు కనిగిరి పట్టణ ప్రాంతము మరియు పామూరు మండల బూత్ లెవెల్ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొని యున్నారు.

# విశ్రాంత ఎస్ బి ఐ మేనేజర్ కు సన్మానం



నెల్లూరు స్వర్ణసాగరం జూలై 11

, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో మేనేజర్ గా ఉద్యోగ విరమణ గావించి తనకు వచ్చిన వచ్చిన గ్రాట్యుటీ డబ్బు తో స్వంతంగా అన్నపూర్ణా సమేత కాశీ విశ్వనాధుని గుడి నిర్మాణం చేసి సనాతన ధర్మానికి జీవం పోస్తున్న గురువులు తలపల మునుస్వామి ని గురు పౌర్ణమి సందర్భంగా శాలువా తో, పూల మాలతో సత్కారం చేసిన పొట్లూరి శ్రీనివాసులు బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, బీజేపీ నెల్లూరు జిల్లా కార్యదర్శి పొట్లూరి విజయలక్ష్మి

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మండల అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు



శాంతిపురం స్వర్ణసాగరం న్యూస్

శాంతిపురం మండలం రేగడిదనేపల్లి గ్రామపంచాయతీ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్ నాయుడు గ్రామాల్లో పర్యటించి ఆ గ్రామసమస్యల అడిగి తెలుసుకుని సమస్యలు ను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని రానున్న రోజు ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన సూపర్ సిక్స్ లో భాగంగా హామీఇచ్చినఅన్నిసంక్షేమ పథకాలుప్రజలకు అందుతాయని ముఖ్యమంత్రి గారు సంక్షేమాన్ని అభివృద్ధిని రెండు కళ్ళుగా భావించి ముందుకు సాగుతున్నారని త్వరలోనే అన్ని సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరుస్తారని చెప్పారు ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ఆర్ఎస్ నాగరాజు క్లస్టర్ ఇంచార్జ్ రాజేంద్రప్రసాద్ మరియు యూనిట్ ఇన్చార్జ్ రమేష్ రెడ్డి గారు మరియు మండల నాయకులు మరియు ఆనికర పంచాయతీ పార్టీ అధ్యక్షులు పంచాయతీ బూత్ ఇన్చార్జులు కె ఎస్ ఎస్ లు పాల్గొనడం జరిగింది

# అభివృదే నినాదంగా కూటమి ప్రభుత్వం నడుస్తుంది..



విడవలూరు, స్వర్ణ సాగరం జూలై 11:

మండలంలోని అలాగనిపాడు, అన్నారెడ్డి పాలెం,ముదివర్తి పంచాయతీలలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. అదేవిధంగా ప్రజల యోగ క్షేమాలు విచారిస్తూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన పెన్షన్ల పెంపు, దీపం 2 పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 సిలెండర్లు, తల్లికి వందనం పథకాల గురించి ప్రజలకు వివరించారు. రైతులను ఆదుకునేందుకు ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకంతో పాటు ఆగష్టు 15 నుంచి అమలు చేయనున్న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి,మండల కన్వీనర్ ఏటూరు శ్రీహరి రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి,పూండ్ల అచ్యుత్ రెడ్డి, పొనుగోటి నారాయణ,ఎంపీటీసీ చింతాటి జగన్మోహన్, అయ్యప్ప, బండ్ల గోవర్ధన్, రఫీ, ఇమామ్ భాష, శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి




ఎస్టీయూ


స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

ఇటీవల ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల్లో భాగంగా మండలానికి విచ్చేసిన ఉపాధ్యాయులకు సంబంధించి వేతనాల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ బి.ఎన్.కండ్రిగ మండల శాఖ అధ్యక్షులు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి సమితి వెంకటేష్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్, ముని సుబ్రమణ్యం లకు ప్రాతినిధ్యం చేశారు.ఈ సందర్భంగా వారు తెలుపుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తున్నామని ఉపాధ్యాయులకు సంబంధించి ఎస్.ఆర్.లు నమోదు పూర్తి చేయాలని, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని, రాబోయే ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండల కేంద్రంలో నిర్వహించాలని తదితర అంశాలపై ప్రాతినిధ్యం చేయగా సానుకూలంగా స్పందించారన్నారు. త్వరలో అన్నింటికీ పరిష్కారం లభిస్తుందన్నారు.ఈ సమావేశంలో ఎస్టీయూ నాయకులు యువశ్రీ మురళి, లక్ష్మయ్య, చైతన్య, తదితరులు పాల్గొన్నారు

# పీ4లో మాచర్లవారిపాలెంను దత్తత తీసుకున్న ఎన్ డి ఆర్ గ్రూప్

నెల్లూరు స్వర్ణ సాగరం

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన 300 నివాసాలపై సోలార్ యూనిట్లను ఏర్పాటు చేస్తామన్న ప్రముఖ పారిశ్రామికవేత్తనాయుడు ఆదికేశవులు రెడ్డి విద్యార్థులకు విద్యాపరమైన సహకారం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పన, పేదల ఆర్థికాభివృద్ధికి చర్యలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి లబ్ధి పొందేలా చైతన్యం చేయడం తదితర బాధ్యతలు చేపట్టనున్న ఎన్ డి ఆర్ గ్రూప్ ఎన్ డి ఆర్ గ్రూప్ అధినేత నాయుడు ఆదికేశవులు రెడ్డికి ధన్యవాదములు తెలియజేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పీ4 కార్యక్రమంలో వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, ధనవంతులు ముందుకొచ్చి గ్రామాలను దత్తత తీసుకోవాలని పిలుపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజనరీకి పీ4 కార్యక్రమం అద్భుత నిదర్శనమన్న సోమిరెడ్డి లిపీ4 కార్యక్రమం విజయవంతానికి అధికారులందరూ సమన్వయంగా పనిచేయాలని నెల్లూరు ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో నిర్వహించిన సమీక్షలో సూచనలుచేసిన ఎమ్మెల్యే ఎన్ డి ఆర్ గ్రూప్నెల్లూరు స్వర్ణ సాగరంఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన 300 నివాసాలపై సోలార్ యూనిట్లను ఏర్పాటు చేస్తామన్న ప్రముఖ పారిశ్రామికవేత్తనాయుడు ఆదికేశవులు రెడ్డి విద్యార్థులకు విద్యాపరమైన సహకారం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పన, పేదల ఆర్థికాభివృద్ధికి చర్యలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి లబ్ధి పొందేలా చైతన్యం చేయడం తదితర బాధ్యతలు చేపట్టనున్న ఎన్ డి ఆర్ గ్రూప్ ఎన్ డి ఆర్ గ్రూప్ అధినేత నాయుడు ఆదికేశవులు రెడ్డికి ధన్యవాదములు తెలియజేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పీ4 కార్యక్రమంలో వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, ధనవంతులు ముందుకొచ్చి గ్రామాలను దత్తత తీసుకోవాలని పిలుపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజనరీకి పీ4 కార్యక్రమం అద్భుత నిదర్శనమన్న సోమిరెడ్డి లిపీ4 కార్యక్రమం విజయవంతానికి అధికారులందరూ సమన్వయంగా పనిచేయాలని నెల్లూరు ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో నిర్వహించిన సమీక్షలో సూచనలుచేసిన ఎమ్మెల్యే



# చిట్టతూరులో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం ఘనంగా నిర్వహణ



స్వర్ణ సాగరం -తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని జాతీయ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మార్గనిర్దేశనలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం తొట్టంబేడు మండలంలో విస్తృతంగా చేపట్టారు. ఈ కార్యక్రమం కింద రావెళ్ల మునిరాజా నాయుడు నాయకత్వంలో చిట్టతూరు హరిజనవాడ, అరుంధతి వాడ, లక్ష్మీపురం, గణపతి కాలనీ గ్రామాలలో ఇంటింటికి సందర్శించి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ, వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ముఖ్యంగా "తల్లికి వందనం", "ఎన్టీఆర్ భరోసా", గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటాచలం, మునిరత్నం, యూనిట్ బాలాజీ రెడ్డి, ప్రతాప్, శివ కుమార్ రెడ్డి, మణి, వెంకటయ్య, సచివాలయ సిబ్బంది, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారిని దర్శించుకున్న తుని ఎమ్మెల్యే యనమల దివ్య



కాణిపాకం, జులై 11 : స్వర్ణసాగరం

కాణిపాక స్వామివారిని దర్శించుకున్న తుని ఎమ్మెల్యే యనమల దివ్య.కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామివారి ని దర్శించుకున్న తుని నియోజకవర్గ శాసనసభ్యురాలు మరియు ప్రభుత్వ విప్ యనమల దివ్య , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, వాసు, తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో శనివారం విద్యుత్ అంతరాయం ఉన్న ప్రాంతాలు

నాయుడుపేట స్వర్ణసాగరం జూలై 11

నాయుడుపేట పట్టణంలోని 33/11కేవీ సబ్స్టేషన్ నుండి వెళ్లే అన్ని 11 కెవి ఫీడర్ల లో అత్యవసర మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 09 :00 గంటల నుండి 12:30 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని నాయుడుపేట విద్యుత్ శాఖ ఏఈ ఈ ఎన్. శివశంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. నాయుడుపేట పట్టణంలోని అగ్రహార పేట, పిచ్చిరెడ్డి తోపు, అమరా గార్డెన్, చంద్రమౌళి నగర్,పిచ్చిరెడ్డి తోపు,విజయ గణపతి టెంపుల్ , టీచర్స్ కాలనీ,బాలాజీ గార్డెన్,గాంధీ మందిరం,జైహింద్ కాలనీ,పొగ గొట్టం,గరిడి వీధి,కోళ్ల ఫారం,ఆవని హోమ్స్ ,కాళహస్తి బైపాస్ రోడ్,హెచ్ పి పెట్రోల్ బంక్ ,రాజగోపాల పురం,శ్రీరామ్ నగర్ ,అశోక్ నగర్,జువ్వల పాలెం , విన్నమాల గేట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు.పట్టణ ప్రజలు విద్యుత్ వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# నాయుడుపేటలో పోలేరమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

నాయుడుపేట స్వర్ణ సాగరం జూలై 11



నాయుడుపేట గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు ద్వారా 3, 36, 238 రూపాయలు వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుధీర్ బాబు తెలియజేశారు. శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,కార్యనిర్వాహణాధికారి రవికృష్ణ, సిబ్బంది నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుని సేవలో సంగీత దర్శకుడు శివమణి

కాణిపాకం , స్వర్ణ సాగరం జులై 11 :



గణనాధుని సేవలో ప్రముఖ డ్రమ్స్ విధ్వాంసుడు సంగీత దర్శకుడు శివమణి. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ప్రముఖ డ్రమ్స్ విధ్వాన్సుడు, సంగీత దర్శకుడు శివమణి , అలాగే సినీ నటుడు సంతోష్ శోభన్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, చిన్నస్వామి,తదితరులు ఉన్నారు.

# డాక్టర్ రెడ్డప్ప ఆధ్వర్యంలో మానవహారం








సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రెడ్డప్ప

కాణిపాకం, జులై 11 స్వర్ణ సాగరం

ఇద్దరు వద్దు ఒకరు ముద్దు నినాదంతో ప్రజలకు తెలియజేసిన ఐరాల ప్రభుత్వ డాక్టర్ రెడ్డప్ప. ఐరాల మండలం శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఐరాల ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఐరాల పురవీధులలో ఐరాల ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ రెడ్డప్ప ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించి ప్రజలకు ఇద్దరు వద్దు ఒకరు ముద్దు అన్న నినాదాలతో ప్రజలకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు, అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ కాన్పునకు కాన్పునకు మధ్య ఎడమ పాటించుటలో అవగాహన కల్పించాలని వెంటనే దాల్చ కుండా కనీసం మూడు సంవత్సరాల వ్యవధి ఉన్నప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా జీవించేటట్లు చూడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది ,కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి..

### అస్తవ్యస్తంగా చేగొమ్మ గ్రామం..

### ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు..

### సిపిఎం గ్రామ కార్యదర్శి ఉన్నం హరినాథ్ బాబు...

**స్వర్ణసాగరం ఖమ్మం జిల్లా జూలై / 11**

ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలంలోని చేగొమ్మ గ్రామం సమస్యల వలయంలో చిక్కుకొందని దీని ద్వారా గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామంలో ఏ రాజకీయ పార్టీ కూడా స్పందించకుండా మాకేంటి అన్న చందంగా వ్యవహారిస్తున్నారని సిపిఎం గ్రామ కార్యదర్శి ఉన్నం హరినాధ బాబు శుక్రవారం పత్రికా ప్రకటనలో విమర్శించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు మాత్రం స్థానికంగా నిధులు లేవనే పేరుతో ఉత్సవ విగ్రహంగా రావడం,వెళ్లడం తప్పితే ఏ ప్రజా సమస్యలను పరిష్కరించిన దాఖలాలు లేనే లేవని ఆగ్రహించారు.గ్రామంలో వేలాది రూ. వెచ్చించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని, అవి పని చేయక చాలా కాలం అయిందని అన్నారు. గ్రామంలో చిల్లర దొంగతనాలు చాలానే జరుగుతున్నాయని,ఇప్పుడు ఏకంగా పీర్ల సావిడిలో ఉన్న పీర్లు ఎవరో గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారని,దేవాలయంలో గుడి గంటలు కూడా మాయామయ్యాయని ఆవేదన చెందారు.ఈ విషయంపై అనేక మంది గ్రామస్థులు గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకొని వెళ్లినా ఏ మాత్రం ఫలితం లేకుండా పోయిందని, కొద్ది మంది గ్రామస్థులు స్థానిక వాట్సాప్ గ్రూపులో ఈ విషయాన్నీ ప్రస్థావిస్తే నిధులు లేవని, సీసీ



కెమెరా రిపేర్లకు 50 వేలకు పైగా ఖర్చు అవుతాయని, మీరు ఇస్తారా...? అంటూ తన స్థాయిని కూడా మరిచిపోయి గ్రామ పంచాయితీలో పని చేస్తున్న సామాన్య సిబ్బంది వారు ప్రశ్నలు సంధించడంగమనార్హమని పేర్కొన్నారు.అనేక రోజుల తరబడి మంచి నీటి సరఫరా కావడం లేదని,ఒక వేళ అడపాదడప సరఫరా చేసిన నాలుగు బిందెలకు మించి రాని పరిస్థితి ఉందని,పారిశుధ్య సమస్య గ్రామంలో ఉందని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ వీధుల్లో తిప్పడం ఎప్పుడో బంద్ అయిందని ప్రజలు వాపోతున్నారు.అదే విధంగా అనేక వీధులలో విద్యుత్




దీపాలు వెలగడం లేదన్నారు.పంచాయతీ సిబ్బంది కూడా నిధులు లేమి సాకు చూపెట్టి విధులలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని ప్రజలు చర్చించుకొంటున్నట్లు చెప్పారు.చావుకు, పెండ్లికి ఒకటే మంత్రం అన్నట్టుగా అన్నింటికీ నిధులు లేవు, మేము ఏమి చేయలేమని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని,విధులు నిర్వహించేందుకు గ్రామంలో పారిశుధ్య కార్మికులు ఉన్నారనే సంగతే గ్రామస్థులు మరిచి పోయినట్లుందని ఎద్దేవా చేశారు.గత మార్చి నెల నుండి సర్పంచ్ లేక పోవడం,ప్రత్యేక అధికారి,గ్రామపంచాయతీ కార్యదర్శి చేతుల్లో స్థానిక పరిపాలన సాగడం, పైగా నిధులలో కోత పడటంతో కార్యదర్శి కి కలిసి వచ్చిన అవకాశంగా ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి నెలకొందని,ఇప్పటికైనా చేగొమ్మ గ్రామంలో ప్రజా సమస్యలు గుర్తించి, వాటిని పరిష్కరించి, కనీస అవసరాలు తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## శ్రీకాళహస్తి తహసీల్దార్ కార్యాలయంలో అలసత్వం - విద్యార్థుల బాధలు వెల్లువెత్తుతున్నాయి



**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి,**

శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి లోని తహసీల్దార్ కార్యాలయంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీపై అధికారుల నిర్లక్ష్యం తలెత్తింది. ఇంజినీరింగ్, ఇంటర్మీడియట్, డిగ్రీ వంటి విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం విద్యార్థులు అవసరమైన ధ్రువీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్నా, అక్కడ అధికారులు మాత్రం జాప్యం చేస్తూ విద్యార్థులను నిరాశపరుస్తున్నారు.వీఆర్వోలు సెలవులో ఉన్నారని, డిప్యూటీ తహసీల్దార్ అందుబాటులో లేరని చెబుతూ ఒకరి పై మరొకరు బాధ్యతలు నెట్టేస్తూ న్యాయమైన సేవల్ని ఆలస్యం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కౌన్సిలింగ్ తేదీలు దగ్గరపడటంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు మాత్రమే ఈ ధ్రువీకరణ పత్రాల అవసరం ఉండటంతో, వారిపై తీవ్ర ప్రభావం పడుతోంది.తహసీల్దార్ కార్యాలయం వద్ద కనిపిస్తున్న గందరగోళ పరిస్థితులు ప్రజా సేవల పట్ల అధికారుల తీరును ప్రస్ఫుటంగా చూపిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే సమస్య పరిష్కరించకపోతే, విద్యార్థుల భవిష్యత్తు తీవ్రంగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణ చర్యలు తీసుకొని కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల మంజూరులో వేగం పెంచాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాసరం వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు హర్షణీయం: కలవగుంట భరత్ రెడ్డి

**స్వర్ణ సాగరం -తొట్టంబేడు,**



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం లోని కాసరం వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయడం సంతోషకరమైన విషయమని ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.కాసరం పరిధిలో విద్యుత్ సమస్యలు అధికంగా ఉండటం వల్ల అనేకసార్లు ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్లిన విషయాన్ని భరత్ రెడ్డి తెలిపారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు కాసరం వద్ద 72 సెంట్ల భూమిని ఇప్పటికే కేటాయించారని, దాదాపు రూ.5 కోట్లు వ్యయంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడతారని వివరించారు. త్వరలోనే ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించనున్నారని, అనంతరం పనులు వేగంగా ముందుకెళ్లే అవకాశం ఉందని తెలిపారు.కాసరం ప్రాంత ప్రజల తరఫున ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ సబ్ స్టేషన్ వల్ల స్థానికులకు నిరంతర విద్యుత్ సరఫరా లభించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# లోతు వాని గుంట ప్రాంత సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**నాయుడుపేట స్వర్ణ సాగరం జూలై 11**

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని లోతువానిగుంట ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. శుక్రవారం నాయుడుపేట మున్సిపాలిటీలోని భూపయ్య కాలనీ,బీడీ కాలనీ,లోతువాని గుంట ప్రాంతాల్లో ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు,అందించిన సంక్షేమ ఫలాల వివరాలను తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లోతవానిగుంటలోని ప్రజలు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.పట్టణంలోని ప్రధాన డ్రైనేజీ కాలువ అయిన విన్నమాల కాలువ చెత్తా,చెదారాలు,పిచ్చి మొక్కలతో నిండి అస్తవ్యస్తంగా ఉండడంతో డ్రైనేజీ నీరు పోయే వీలు లేక దుర్గంధ భరితంగా తయారైందని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు.అలాగే స్మశాన వాటికకు వెళ్లే దారి సరిగ్గా లేదని వివరించారు.అందుకు స్పందించిన ఎమ్మెల్యే స్వయంగా విన్నమాల కాలవ, స్మశానవాటిక దారిలను పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విన్నమాల కాలువ పూడిక తీయించడం తోపాటు స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల రాజేష్,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల



సుబ్బారావు,నాయకులు వినుకొండ ధనంజయ, జువ్వలపాటి మస్తాన్,బిరదవాడ నారాయణ,మల్లాం రవికుమార్, పలుకూరు ముత్యాలయ్య,మొండెం బాబు, చేవూరు చెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయం నందు పంచాయతీ అడ్వాన్స్ ఇండెక్స్ పై ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించన మండల అధ్యక్షురాలు తనుజా రెడ్డి



**వెంకటగిరి, జూలై:11,స్వర్ణసాగరం**

వెంకటగిరి మండలం లోని మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అధ్యక్షురాలు తంబిశెట్టి తనూజ అధ్యక్షతన పంచాయతీ అడ్వాన్స్ ఇండెక్స్( పై ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. భారతదేశం 2030 సంవత్సరానికి 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించే దిశగా గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందాలని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్ ,ఎంపీడీవో వెంకటగిరి వారు మరియు డిప్యూటీ ఎంపీడీవో కె.వి రమణయ్య, అందరూ మండల స్థాయి అధికారులు, పంచాయతి కార్యదర్శులు, TOT%µs ,ఇంజనీరింగ్ సహాయకులు, ఏఎన్ఎంలు డిజిటల్ సహాయకులు,వెల్ఫేర్ సహాయకులు హాజరు కావడం జరిగింది.

## పంచాయతీ పురోగతి వివరాలను పారదర్శంగా సేకరించాలి.



**స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ.**

పంచాయతీ పురోగతి వివరాలను పారదర్శంగా సేకరించి ఆన్లైన్లో నమోదు చేయాలని తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ ఎంపీడీవో వెంకటరత్నమ్మ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ అడ్వాన్స్ మెంట్ ఇండికేటర్ సర్వేపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంఈఓ ముని సుబ్రణ్యం రవీంద్రనాథ్ వైద్యాధికారి మురళీధర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరత్నమ్మ మాట్లాడుతూ 2022-23, 2023-24 సంవత్సరాలు సంబంధించి పంచాయతీ పురోగతిపై వివరాలను సేకరించాలన్నారు.ప్రధానంగా 17 శాఖల నుంచి వివరాలను సేకరించి నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు.ప్రధానంగా పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్,ఇరిగేషన్,రెవెన్యూ,ఆరోగ్యం తదితర శాఖల నుంచి వివరాలను సేకరించాలన్నారు.వివరాల సేకరణ పూర్తయిన తర్వాత గ్రామసభ నిర్వహించి ఆమోదం తీసుకోవాలన్నారు.అనంతరం ఆయా పంచాయతీ సెక్రటరీలు పంచాయతీ పురోగతి వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తే వాటిని ఆయా మండల్ పరిషత్ అధికారులు అప్రూవల్ చేయడం జరుగుతుందన్నారు.తదనంతరం వీటిని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పరిశీలించి పంచాయతీ పురోగతిపై స్కోరింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఎంఈఓ ముని సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పంచాయతీ పురోగతిపై నిర్వహించే సర్వే వల్ల నిర్దిష్ట రంగాల్లో బలహీనతలను గుర్తించడానికి వీలు పడుతుందన్నారు.తద్వారా వాటిని అధికమించడానికి తగు చర్యలు చూసుకోవడానికి సహాయపడతాయన్నారు.వీటి వల్ల భవిష్యత్తులో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుకోవడానికి అవకాశం ఉందన్నారు. అనంతరం సర్వే విధానాన్ని రిసోర్స్ పర్సన్ హేమంత్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీలో ఉన్న అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు..

## పేదల బతుకుల్లో పండుగ వెలుగులు: బీసీ విభాగం టీడీపీ నేతలు



**స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి,**

శ్రీకాళహస్తి నియోజక వర్గం శ్రీకాళహస్తి లోని పేదల బతుకుల్లో పండుగ వెలుగులు నింపుతున్న సుపరిపాలన ప్రారంభం పట్ల తెలుగు దేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమం, భద్రత, అభివృద్ధి అందిస్తున్నదని ఆయన కొనియాడారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా బీసీ విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆరవ వార్డు గజేంద్రనగర్ ప్రాంతంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఉచిత గ్యాస్ సిలిండర్, సామాజిక భద్రతా పెన్షన్, తల్లికి వందనం వంటి పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మరియు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పట్ల తమ కృతజ్ఞతలు తెలియజేశారు. తమ గడపలకే చంద్రన్న పాలన అడుగుపెడుతోందని, ఇప్పుడు వారి ముఖాల్లో ఆనందపు వెలుగు కనిపిస్తోందని తెలిపారు.ప్రముఖులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భయపెట్టే పాలన నుండి సంక్షేమాన్ని ప్రాతినిధ్యం వహించే పాలన వైపు తీసుకెళ్తున్న ఎన్డీయే నాయకత్వం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. ఉమేష్ రావు, క్లస్టర్ ఇన్‌చార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ చైర్మన్ డి.వి. నారాయణ, తిరుపతి పార్లమెంట్ నాయకులు రామచంద్రయ్య, నితీష్, ఎల్లయ్య, రాజయ్య, మణి, మునికృష్ణయ్య, సాంబయ్య, పార్వతమ్మ, నాగభూషణమ్మ, మునిరాజమ్మ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైసీపీ ట్రేడ్ యూనియన్ కార్యదర్శిగా రఘుపతి రాజు

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 11**



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలానికి చెందిన రఘుపతి రాజు ను చిత్తూరు జిల్లా వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శిగా శుక్రవారం నియమితులయ్యారు.ఈ సందర్భంగా రఘుపతి రాజు మాట్లాడుతూ తను బంగారుపాళ్యం మండలంలో వైసిపి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడడంతో వైఎస్సార్ పార్టీ తన సేవలను గుర్తించి తనను జిల్లా స్థాయికి పంపించిన ఘనత వైసిపి మండల నాయకులదని తను జిల్లా స్థాయికి వెళ్లడంతో బాధ్యత మరింత పెరిగిందని తనకు ఇచ్చిన ఈ పదవిని సక్రమంగా వినియోగించుకుంటూ వైయస్సార్సీపి పార్టీ పట్ల విధేయత కలిగి ఉంటానని, పార్టీ కోసం అహర్నిశలు పోరాడి 2029వ సంవత్సరంలో తిరిగి ఏపీలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలని తన లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి,జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ ఎంబి కుమార్ రాజా వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి బంగారుపాళ్యం మండల క్షత్రియ సంఘం అధ్యక్షులు కామరాజు ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ అధ్యక్షులు షాకీర్ భాష, సోషల్ మీడియా అధ్యక్షులు శైలేష్ బాబు తగ్గువారిపల్లె ఎంపీటీసీ1, హేమచంద్ర, మైనారిటీ నాయకులు ఖాదర్ భాష, సుహేల్ అహమ్మద్, తెలగం నాగభూషణం, ఫజిలు భాష తదితరులు పాల్గొన్నారు

## సుపరిపాలనకు తొలి అడుగులో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్



కనిగిరి స్వర్ణ సాగరం జులై 11

కూటమి ప్రభుత్వం అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.శుక్రవారం కనిగిరి పట్టణంలోని 7వ వార్డు కొత్తూరులో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు డ్రోన్లను పంపిణి చేసిన మంత్రి గొట్టిపాటి





కనిగిరి స్వర్ణ సాగరం జులై 11

రైతులకు సబ్సిడితో అందిస్తున్న డ్రోన్లను సాధ్వినియోగం చేసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.కనిగిరిలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడితో కూడిన డ్రోన్లను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తో కలిసి పంపిణి చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్సహించెందుకు రైతులకు డ్రోన్లను సరఫరా చేస్తుందని సబ్సిడితో అందిస్తున్న డ్రోన్లను ప్రతి ఒక్క రైతు సాధ్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమం





స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి జులై 11:-

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ పద్మావతి ఆధ్వర్యం లో తీర్థం పిహెచ్ సి నందు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ అధిక జనాభా దేశప్రగతికి అవరోధం,దేశాభివృద్ధికి కుటుంబ నియంత్రణ అవసరమని ,బిడ్డకు,బిడ్డకుమద్య యెడం పాటించాలని వివరించారు. అలాగే హెచ్ ఈ ఓ కాంతమ్మ మాట్లాడుతూ, అధిక జనాభపెరుగుదల నష్టాల వల్ల చర్చిద్దామని, చిన్నకుటుంబం చింతలేని కుటుంబమని అమ్మాయి వయస్సు 18 అబ్బాయి వయస్సు21 ఉండాలని,కుటుంభనియంత్రణ పాటిస్తే ఆరోగ్య కుటుంబం సాధ్యమని, శారీరకంగా, మానసికంగా ఆరోగ్యం ఉండాలని అందుకే వ్యక్తిగత శుభ్రత,పరిసరాల పరిశుభ్రత పాటించాలి అని వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో హెచ్ ఎస్ తిరుమలమ్మ, ఎల్టి హరి, ఎం పి హెచ్ ఎ రాజారెడ్డి,, స్టాఫ్ నర్సులు ఆశాలు మరియు ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన హమాలీల సమస్యలకు సత్వర పరిష్కారం చూపిన చైర్మన్ శ్రీనివాసులు,

వి కోట స్వర్ణ సాగరం జులై 11 :

చిత్తూరు జిల్లా వి.కోటమండలంలోని హమాలీ వర్కర్స్ యూనియన్ పరిధిలోని సభ్యుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. మండల కేంద్రమైన వి కోట లో శుక్రవారం హమాలీ వర్కర్స్ లోడింగ్ అండ్ అన్ లోడింగ్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కన్యాకాపరమేశ్వరి వీధిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వారిని ఇటీవల హమాలి యూనియన్ నేతలు కలసి వీకోటలో హమాలీలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సూచన మేరకు హమాలీలకు ఓగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ దాక్టర్ విజయకాంత్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఏ ఎన్.ఎం. లు, ఆశా సిబ్బంది వైద్య శిబిరం లో ఉచిత వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన దశాబ్దాల కాలంగా మండలంలో లోడింగ్ అన్లోడింగ్ సేవలందిస్తున్న హమాలీలకు సరైన వైద్య సేవలు ఎంతోఅవసరమన్నారు. వారి న్యాయమైన కోర్కెలు పరిష్కరించేందుకు తాము





ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హామలీలకు, బీపీ, రక్తపరీక్ష లు, చర్మవ్యాధులకు, మోకాళ్ళ నొప్పులు, జ్వరానికి సంబంధించి పరీక్ష నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మాత్రలు, ఆయింట్మెంట్లు ఇతర మందులను ఇచ్చారు. దాదాపు 100 మంది హమాలీలు, వారి కుటుంభ సభ్యులు, మండల ప్రజలకు ఉచిత వైద్య చికిత్సను అందించారు. ఉచితవైద్య శిబిరం ప్రారంభానికి లేబర్ లాస్ కన్సల్టేన్సీ సర్వీస్ కార్యదర్శి మరియు హామలీ ల జిల్లా నాయకులు పి. చైతన్య ముఖ్య అతిధి లు గా పాల్గొన్నారు హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు తంగరాజ్, స్థానిక యూనియన్ కార్యదర్శి అరుణ్, నాయకులు పాల్గొన్నారు. హమాలీ లకు ప్రత్యేముగా వైద్య శిబిరం నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ గారికి చైతన్య, తంగ రాజ్, అరుణ్ లు కృతజ్ఞతలు తెలిపారు. వైద్య శిబిరం లో హామాలీలకు వైద్య సేవలు అందించిన ఓగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లకు, సిబ్బంది కి హమాలీల తరపున ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తనయుడు పి యన్ నాగరాజు, వార్డు సభ్యులు కుమార్ రాజు శశికళ, సంపత్, భాస్కర్ తో పాటు పెద్ద ఎత్తున హమాలీలు పాల్గొన్నారు.

## సుపరిచితంగా... ఏడాది పాలన... మరో నాలు గేళ్ళల్లో.. సీఎం చంద్రన్నతోనే.. స్వర్ణ యుగ పాలన..?





### -ఇంటింటికి సుపరిపాలన కార్యక్రమంలో ఎంపీ దుర్గమల్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్

చిత్తూరు (శ్రీరంగరాజపురం) స్వర్ణ సాగరం: (జూలై 11)

రాష్ట్రంలో ప్రస్తుతం సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏడాదిలోని ప్రజలకు సుపరిచితంగా పాలన అందించడం జరిగిందని, మరో నాలుగేళ్లలో రాష్ట్రం స్వర్ణ యుగ పాలనకు నాంది పలుకుతారని ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరు కార్పొరేషన్ చిత్తూరు 16వ వార్డు, దుర్గా నగర్ కాలనీలలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పి వి కే న్ డిగ్రీ కళాశాలలో ఆరోగ్య సంజీవిని యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు 16వ వార్డుకు చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు రొశి నగర్ కాలనీ కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు ఆ ప్రాంతంలోని గడప గడప కెళ్ళి సుపరిపాలనలో తొలి అడుగుకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ.., ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ.., వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలియజేస్తూ.. ముందుకు సాగారు. అంతేకాకుండా స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుంటూ.., కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ.., మరి కొన్నింటిని తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వృద్ధాప్య, వితంతువు, ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులు,ప్రత్యేక ప్రతిభావంతులకు సకాలంలో పింఛన్ ను అందజేస్తున్నారా లేదా.., కూటమి ప్రభుత్వం పాలన ఎలా ఉంది అంటూ ఆరా తీశారు. ఇందుకు ప్రజలు ,లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ... మాది ప్రజా ప్రభుత్వమన్నారు. ఏడాది పాలనలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసి, వారి జీవితాలలో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనాదక్షతను, ఇది మంచి ప్రభుత్వమని కొనియాడుతున్నారని ఎంపీ, ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్, కార్పొరేటర్ అశోక్, 16 వార్డు టిడిపి ఇన్చార్జ్ చిట్టిబాబు , ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సమిష్టిగా అభివృద్ధి చేసుకుందాం





పెళ్లకూరు స్వర్ణసాగరం జూలై 10.

పార్టీలకు అతీతంగా సమిష్టిగా మండలంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసుకుందామని స్థానిక జడ్పిటిసి సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు పూర్తిచేసుకుని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పదంలో నిలుపుకుందామని పిలుపునిచ్చారు. ముఖ్యంగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామాలను గుర్తించి సత్వరమే నీటి ఎద్దడి నుండి అక్కడి ప్రజలకు మంచినీరు అందించేలా చర్యలు తీసుకుందామని సూచి ంచారు. జిల్లా పరిషత్ నిధు లను సద్వినియోగం చేసుకునేలా నాయకులు ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు. ఏడాదిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై పలు శాఖల అధికారులు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ రెడ్డి, తాసిల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో ప్రమీల రాణి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కందారపు రాజమ్మ కు రేణిగుంట సిపిఎం పార్టీ సంతాపం ప్రకటన

### సిపిఎం పార్టీ కందారపు మురళి తల్లి రాజమ్మ అనారోగ్యంతో మరణం

రేణిగుంట స్వర్ణ సాగరం జులై 11



తిరుపతి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి తల్లి శ్రీమతి కందారపు రాజమ్మ 82సం అనారోగ్యంతో శుక్రవారం మధ్యాహ్నం 1.30 నిమిషాలకు తృది శ్వాస విడిచిన ఆమెకు రేణిగుంట సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ ద్వారా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామని శుక్రవారం నాడు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్ మాట్లాడుతూ కందారపు మురళి అన్న తల్లి మరణించిన వార్త వినగానే దిగ్భ్రాంతికి గురయ్యామని, తల్లిని పోగొట్టుకొని బాధలో ఉన్న వారికి, వారి కుటుంబ సభ్యులకు రేణిగుంట సిపిఎం పార్టీ ద్వారా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. రేపు శనివారం ఉదయం తిరుపతి యశోద నగర్ లోని సిపిఎం కార్యాలయం దగ్గర ఉన్న ఇంటి వద్ద అంత్యక్రియలు జరుపుతున్నందువలన సిపిఎం పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, కార్మిక సంఘాలు, యూనియన్ నాయకులు అందరూ ఈ అంత్యక్రియల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# 'సూపర్‌మ్యాన్' సినిమాకు సెన్సార్ కట్స్





సినిమా సెన్సార్‌పై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ తీసుకుంటున్న నిర్ణయాలు మరోసారి విమర్శలకు దారి తీస్తున్నాయి. ఈ ఏడాది విడుదలైన మోహన్‌లాల్ ఎంపురాన్ సినిమాతో పాటు, ఇటీవల వచ్చిన జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ సినిమాలకూ సెన్సార్ పలు కోతలు సూచించిన విషయం తెలిసిందే. దీంతో సెన్సార్ బోర్డు నిర్ణయాలపై పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే ఇండియాలో తాజాగా విడుదలైన హాలీవుడ్ చిత్రం 'సూపర్‌మ్యాన్' సినిమాలో కూడా 33 సెకన్ల రొమాన్స్ సన్నివేశాన్ని తొలగించడంపై సినీ ప్రియులు, విశ్లేషకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఇష్టానుసారం కత్తిరించడం వల్ల సినిమా తన సహజత్వాన్ని కోల్పోతుందని, కొన్ని చోట్ల సన్నివేశాలు అర్థం కాకుండా ఉన్నాయని ఇటీవల ప్రీమియర్ చూసిన ప్రేక్షకులు పేర్కొన్నారు. అయితే సెన్సార్ తీసుకుంటున్న ఈ ఏకపక్ష నిర్ణయాలపై నటి శ్రేయా ధన్వంతరి ఆగ్రహం వ్యక్తంచేశారు. సూపర్‌మ్యాన్ సినిమాలో సెన్సార్ కట్ చేసింది నిజమైతే, ఈ ఘటన తనకు నవ్వు తెప్పిస్తుంది అన్నారు. ప్రతిరోజూ ఏదో ఒక అనవసరమైన విషయం మన దృష్టికి వస్తుందని, ఇది మనకున్న సమస్యల్లో చిన్నదే కావచ్చు కానీ మిగతా పెద్ద సమస్యల గురించి మనం ఏమైనా ఆలోచిస్తున్నామా అంటే లేదు. ఇలానే ప్రతిరోజూ ఏదో ఒక చెత్త విషయం జరుగుతూనే ఉందంటూ శ్రేయా తన ఆవేదన వ్యక్తం చేసింది. శ్రేయా సినిమాల విషయానికి వస్తే, తెలుగులో నాగ చైతన్య 'జోష్' సినిమాతో పాటు 'స్నేహగీతం' సినిమాలో నటించారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో వచ్చిన 'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్ శ్రేయాకి మంచి గుర్తింపును తీసుకువచ్చింది.

# రీఎంట్రీ ఇస్తోన్న వడ్డే నవీన్ కాకపోతే ఓ ట్విస్ట్!

సినిమా ఇండస్ట్రీలో స్టార్‌డమ్ సంపాదిస్తే సరిపోదు, దాన్ని అలాగే కాపాడుకోగలిగాలి. లేదంటే ఏమాత్రం తేడా వచ్చినా వెండితెరపై కనిపించకుండా పోతారు. టాలీవుడ్ హీరో వడ్డే నవీన్ విషయంలో ఇదే జరిగింది. ఒకప్పుడు ఎన్నో హిట్ సినిమాలు చేసిన ఇతడు చాలా కాలంగా తెలుగు తెరకు కనిపించకుండా పోయాడు. ప్రముఖ నిర్మాత వడ్డే రమేశ్ కుమారుడిగా నవీన్ ఇండస్ట్రీలో అడుగుపెట్టాడు. కోరుకున్న ప్రియుడు చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. రెండో సినిమా పెళ్లితో నవీన్ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది. మనసిచ్చి చూడు, స్నేహితులు, చెప్పాలని ఉంది, చాలా బాగుంది, మా ఆవిడ మీద ఒట్టు మీ ఆవిడ చాలా మంచిది వంటి పలు సినిమాలతో ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు. చివరగా 2016లో ఎటాక్ చిత్రంలో కనిపించాడు. ఆ తర్వాత వెండితెరపై కనిపించనేలేదు. 9 ఏళ్ల తర్వాత ఇతడు విలన్‌గా రీఎంట్రీ ఇవ్వనున్నట్లు ఆ మధ్య ప్రచారం జరిగింది. కానీ ఇంతవరకు దీనిపై ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. యాక్టింగ్ సంగతి పక్కనపెడితే నవీన్ నిర్మాతగా మారనున్నాడు. వడ్డే క్రియేషన్స్ పేరిట నిర్మాణ సంస్థను ప్రారంభించినట్లు తెలుస్తోంది. నటుడిగా కమ్‌బ్యాక్ ఇస్తాడనుకుంటే ఇలా నిర్మాత అవతారం ఎత్తి ట్విస్ట్ ఇచ్చాడంటున్నారు అభిమానులు. ఏదేమైనా సినిమా ఇండస్ట్రీలో నవీన్ సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నారు.



# పెళ్లి అంటేనే భయమేస్తోంది

ఇంటర్నెట్ డెస్క్: తన వ్యక్తిగత విషయాల గురించి ఎప్పుడూ అభిమానులతో పంచుకుంటుంటారు నటి శ్రుతి హాసన్ మరికొన్ని రోజుల్లో 'కూలీ'తో పలకరించనున్న ఆమె.. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. రజనీకాంత్‌తో కలిసి వర్క్ చేసిన అనుభవంతో పాటు తన కెరీర్ గురించి మాట్లాడారు. పెళ్లిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. వివాహం అనే ఆలోచన కూడా తనకు భయాన్ని కలిగిస్తుందన్నారు. శ్రుతి పంచుకున్న విశేషాలు ఆమె మాటల్లోనే..

**అది జీవితకాలపు బాధ్యత..**

"నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడ్డాను. ఆ గుర్తింపును ఓ కాగితం ముక్కతో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుంటుంది. వివాహ బంధాన్ని.. ఆ వ్యవస్థలో ఉన్న విలువలను నేను గౌరవిస్తాను. కానీ, వాటిని ధ్రువీకరించడానికి ఓ చట్టపరమైన కాగితం అవసరం లేదని నా అభిప్రాయం. నా జీవితంలో ఒకసారి నేను వివాహానికి చాలా దగ్గరగా వెళ్లాను. కానీ, అది ముడి పడలేదు. ఇద్దరు మనుషులు ఒక్కటవ్వాలంటే వారి అభిప్రాయాలు కలవాలి. అయినా, పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన విషయం కాదు. అది జీవితకాలపు బాధ్యత"

**తొలి విజయాన్ని ఇచ్చిన టాలీవుడ్..**

"పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన 'గబ్బర్ సింగ్'లో అవకాశం వచ్చినప్పుడు కొన్ని కారణాల వల్ల నేను నటించలేనని చెప్పాను. హరీశ్ శంకర్ నన్ను ఒప్పించారు. ఆ పాత్రలో నన్ను కాకుండా మరో నటిని ఊహించుకోలేనన్నారు. కానీ, ఆ సినిమా నా కెరీర్ మొత్తాన్ని మార్చేసింది. నేను నటించిన ఎన్నో సినిమాలు మంచి సక్సెస్‌ను సాధించినప్పటికీ తొలి విజయాన్ని ఇచ్చింది మాత్రం తెలుగు పరిశ్రమే. పవన్ ఎప్పుడూ వ్యవసాయం గురించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి గురించే మాట్లాడుతుండేవారు. ఆయనకు రాజకీయ రంగం కూడా సరిపోతుంది"

**ఒకరితో ఒకరిని పోల్చలేం..**

"మా నాన్న రజనీకాంత్ ఇద్దరూ తమిళ ఇండస్ట్రీకి రెండు కళ్ల లాంటి వాళ్లు. రజనీకాంత్ సూపర్ స్టార్. ఇన్ని రోజులు మా నాన్న దృష్టికోణంలోనే ఆయన నాకు తెలుసు. 'కూలీ' సినిమాలో ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు పూర్తిగా తెలుసుకున్నాను. సెట్‌లో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. తన చుట్టూ ఉండేవాళ్లు కూడా సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. ఆయన ఎనర్జీకి ఎవరూ సరితూగరు. ఆయనతో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇండస్ట్రీలో ఎంతోమంది గొప్ప నటులు ఉన్నారు. ఎవరి ప్రత్యేకతలు వారికి ఉంటాయి. అమితాబ్ బచ్చన్ కమల్ హాసన్, రజనీకాంత్.. వీరందరినీ ఒకరితో ఒకరిని పోల్చలేం" అని శ్రుతి వివరించారు.



# ఓటీటీలోకి 'కలియుగం-2064'

ఇంటర్నెట్ డెస్క్: శ్రద్ధా శ్రీనాథ్, కిశోర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కలియుగం-2064' ప్రమోద్ సుందర్ దర్శకత్వంలో రూపొందింది. తమిళ, తెలుగు భాషల్లో తెరకెక్కిన ఈ చిత్రం మే 9న విడుదలైంది. ఇప్పుడీ మూవీ సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. ఆహా వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. గతేడాది సైన్స్ ఫిక్షన్ మూవీ 'కల్కి 2898 ఏడీ' ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఇదేతరహాలో 'కలియుగం-2064'ను రూపొందించారు. గ్రాఫిక్స్‌కు ఎంతో ప్రాధాన్యమిచ్చారు. 2064 సంవత్సరంలో ఈ మానవాళికి ఏమవుతుంది.. ఎలాంటి మార్పులు సంభవిస్తాయి? అనే విషయాల్ని ఆధారంగా చేసుకొని తెరకెక్కించారు.



# బుల్లితెరపై సర్ప్రైజ్ ఇచ్చిన తండేల్

హిట్టు కోసం చకోరపక్షిలా ఎదురు చూస్తున్న నాగచైతన్యకు తండేల్ రూపంలో సూపర్ సక్సెస్ దక్కడం ఫ్యాన్స్ ని సంతోషంలో ముంచెత్తింది. ఫిబ్రవరిలో రిలీజైన ఈ ఎమోషనల్ ఎంటర్ టైనర్ చైతుకు మొదటి వంద కోట్ల గ్రాసర్ గా నిలిచి మార్కెట్ ని నిలబెట్టింది. మరీ ఇండస్ట్రీ రికార్డులు బద్దలు కొట్టే స్థాయిలో కాకపోయినా డ్రైగా అనిపించే ఫిబ్రవరిలో అంత విజయం సాధించడం విశేషమే. అయితే అసలు ట్విస్టు ఇది కాదు. తండేల్ హోమ్ ఆడియన్స్ కి ఎక్కువ రీచ్ అయ్యిందని చెప్పడానికి శాటిలైట్ టిఆర్పి రేటింగ్ నిదర్శనంగా నిలుస్తోంది. నిజానికి ఇంత రెస్పాన్స్ బహుశా ఫ్యాన్స్ ఊహించి ఉండరు. టీవీ వర్గాల రిపోర్ట్స్ ప్రకారం తండేల్ టెలివిజన్ ప్రీమియర్ 10.32 రేటింగ్ తెచ్చుకుంది.



ఈ సంవత్సరం ఇలా డబుల్ డిజిటల్ తెచ్చుకున్న సినిమాలు రెండే. సంక్రాంతికి వస్తున్నాం 15.92 తో అగ్ర స్థానంలో ఉండగా పుష్ప 2 ది రూల్ 12.61 తో సెకండ్ ప్లేస్ లో ఉంది. ఇప్పుడు తండేల్ మూడో స్థానం తీసుకుంది. వెంకటేష్, బన్నీ సినిమాలతో పోలిస్తే చైతు మూవీ థియేట్రికల్ గా భీభత్సంగా ఆడలేదు. కానీ చిన్నితెరపై మాత్రం వాటితో పోటీ పడే స్థాయిలో పెర్ఫార్మ్ చేసింది. సముద్రం బ్యాక్ డ్రాప్, చైతన్య సాయిపల్లవిల జంట, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం వెరసి రీచ్ ఎక్కువ వచ్చేందుకు దోహదపడ్డాయి. ఒకపక్క శాటిలైట్ మార్కెట్ అంతకంతా పడిపోతోందని నిర్మాతలు టెన్షన్ పడుతున్న ట్రెండ్ లో తండేల్ కొచ్చిన నెంబర్లు ఉత్సాహాన్ని ఇచ్చేవే. కాకపోతే అన్ని సినిమాలకు ఇలాంటి ఫలితాలు ఆశించలేం. ఓటిటిలో నెల రోజులకే కొత్త చిత్రాలు స్ట్రీమింగ్ కు వస్తున్న నేపథ్యంలో యాడ్స్ తో కూడిన ప్రసారాన్ని చూసేందుకు ఎక్కువ శాతం ప్రేక్షకులు మొగ్గు చూపడం లేదు.